www.akshratimes.com

తెలుగు దినపత్రిక

# అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

RNI.NO : APTEL/2022/90211

సంపుటి : 04 సంచిక : 030 పేజిలు : 08, వెల రూ. 1 రూ/ www.akshratimes.com శుక్రవారం 15 - 05 - 2026

Published by ANANTAPURAM : Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla,Ntr, Karimnagar,Gunturu,East Godavari, West Godavari, Kakinada, Eluru, Sri Potti Sriramulu Nellore, Kurnool



ఫార్ములా ఈ-కార్ రేసు... కేటీఆర్ కు నోటీసులు

## వారంలో ఒక రోజు 'నో వెహికిల్ డే'

- ఏపీ క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయం
- "నా దేశం - నా బాధ్యత" పేరుతో ఏపీలో పొదుపు చర్యలు ప్రారంభించిన ప్రభుత్వం
- మంత్రులు, ఎమ్మెల్యేలు కాన్వాయ్‌లు, విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని సీఎం ఆదేశం
- వారానికి ఒక రోజు 'నో వెహికల్ డే', సైకిళ్ల వాడకాన్ని ప్రోత్సహించాలని సూచన
- బంగారం కొనుగోళ్లు తగ్గించి, స్వదేశీ పర్యాటకాన్ని ప్రోత్సహించాలని ప్రజలకు విజ్ఞప్తి
- రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని, ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టాలని పిలుపు
- ఇది భయపెట్టడానికి కాదు, సంక్షోభాన్ని ఎదుర్కొనే ముందుజాగ్రత్త చర్య అని స్పష్టీకరణ



**అమరావతి :** ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక సంక్షోభాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. "నా దేశం – నా బాధ్యత" అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. సమావేశం - మిగతా 2 లో

## రాయలసీమ ఇకపై 'రక్షణ సీమ'



- ఏఎంసీఏ ప్రాజెక్టుతో ఏపీలో నవ శకం
- రాయలసీమను డి హబ్‌గా మార్చే దిశగా ప్రభుత్వ భారీ అడుగులు
- పుట్టపర్తిలో రూ.15,803 కోట్లతో ఏఎంసీఏ ప్రాజెక్టుకు శంకుస్థాపన
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి భూమిపూజ చేయనున్న సీఎం చంద్రబాబు
- డ్రోన్, డిఫెన్స్ రంగాల్లో మరో 12 కంపెనీల ప్రాజెక్టులకు శ్రీకారం
- వేల కోట్ల పెట్టుబడులతో పాటు వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు

**అమరావతి :** ఒకప్పుడు రత్నాలకు, ఆ తర్వాత ఉద్యాన పంటలకు నెలవైన రాయలసీమ, ఇప్పుడు దేశ రక్షణ రంగంలో కీలక భూమిక పోషించేందుకు సిద్ధమవుతోంది. స్టెల్త్ యుద్ధ విమానాల తయారీకి కేంద్రంగా నిలవనుంది. 'రతనాల సీమ'గా చరిత్రలో, - మిగతా 2 లో

## హిందువులకు క్షమాపణ చెప్పిన కమెడియన్ అలీ



2 లో

- 'ఘర్ సోప్' ప్రకటన వివాదంపై క్షమాపణ చెప్పిన నటుడు అలీ
- సోప్‌కు లక్ష్మీ పూజ చేయడం హిందువుల మనోభావాలను దెబ్బతీసిందని విమర్శలు
- సోషల్ మీడియాలో వెల్లువెత్తిన వ్యతిరేకత, బాయ్‌కాట్ పిలుపులు
- వివాదాస్పద యాడ్‌ను వెంటనే తొలగించాలని కంపెనీని కోరిన అలీ
- ఎవరినీ కించపరిచే ఉద్దేశం తనకు లేదని వీడియో ద్వారా వివరణ

## కర్ణాటకలో హిజాబ్‌పై నిషేధం ఎత్తివేత



2 లో

- కాంగ్రెస్ సర్కార్ కీలక నిర్ణయం
- హిజాబ్‌తో పాటు జనివారం, తలపాగా వంటి వాటికి అనుమతి
- గత బీజేపీ ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేసిన కాంగ్రెస్ సర్కార్
- మత విశ్వాసాల మధ్య సమతుల్యం కోసమే నిర్ణయమన్న ప్రభుత్వం

## అది అగ్నిపర్వతమా, కాదా?

- పసిఫిక్ మహాసముద్రంలో వీడని మిస్టరీ!
- పసిఫిక్ మహాసముద్రం అడుగున ఉన్న భారీ నిర్మాణం 'తము మాసిఫ్'
- దీనిని ప్రపంచంలోనే అతిపెద్ద అగ్నిపర్వతంగా తొలుత భావించారు
- అయితే, ఇది ఒకే అగ్నిపర్వతం కాదని కొత్త పరిశోధనలో వెల్లడైంది
- సముద్ర గర్భం విస్తరించే ప్రక్రియలో ఇది ఏర్పడినట్లు శాస్త్రవేత్తల నిర్ధారణ
- అగ్నిపర్వతం కాకపోయినా,భూమిపై అతిపెద్ద నిర్మాణాలలో ఒకటిగా గుర్తింపు

**ఢిల్లీ :** పసిఫిక్ మహాసముద్రం లోతుల్లో దాగి ఉన్న ఒక అద్భుతమైన భౌగోళిక నిర్మాణం శాస్త్ర ప్రపంచంలో పెద్ద చర్చకు దారితీసింది. తము మాసిఫ్ అని పిలువబడే ఈ భారీ పర్వత వ్యవస్థ, ఒకప్పుడు భూమిపైనే అతిపెద్ద అగ్నిపర్వతంగా భావించబడింది. అయితే, తర్వాతి కాలంలో లభించిన ఆధారాలు ఈ వాదనను సవాలు చేశాయి. దీంతో ఈ నిర్మాణం యొక్క పుట్టుక గురించి శాస్త్రవేత్తలు పునరాలోచించాల్సి వచ్చింది. వాయవ్య పసిఫిక్‌లోని షాట్స్కీ రైజ్ అనే ప్రాంతంలో సముద్ర గర్భంలో ఉన్న ఈ నిర్మాణాన్ని నేరుగా చూడటం సాధ్యం కాదు. అయినప్పటికీ, భూకంప తరంగాల అన్వేషణ, శిలలను తవ్వడం వంటి పద్ధతులతో దీనిపై పరిశోధనలు కొనసాగుతున్నాయి.2013లో 'నేచర్ జియోసైన్స్' పత్రికలో ప్రచురించిన ఒక అధ్యయనం సంచలనం సృష్టించింది. - మిగతా 2 లో



## హంటావైరస్‌కు విరుగుడు సిద్ధం

- కానీ నిధుల కొరతే శాపం!
- క్రూయిజ్ షిప్‌లో హంటావైరస్ వ్యాప్తితో డబ్ల్యూహెచ్ఓ హెచ్చరిక
- మనిషి నుంచి మనిషికి సోకే వైరస్
- నిధుల కొరతతో నిలిచిపోయిన హంటావైరస్ చికిత్స పరిశోధన
- క్లినికల్ ట్రయల్స్ దశలో ఆగిపోయిన చిలీ శాస్త్రవేత్త డాక్టర్ బరియా బృందం
- పరిశోధనలు మళ్లీ మొదలుపెట్టాలంటే 7 మిలియన్ డాలర్ల నిధులు అవసరం



2 లో

## మంత్రి సీతక్కకు కవిత విజ్ఞప్తి



- స్త్రీ నిధిలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలన్న కవిత
- స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన ఎండీపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
- సంస్థను తన గుప్పెట్లో పెట్టుకోవడానికి ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పదవిని కొట్టేయడానికి స్కెచ్ వేశాడని ఆరోపణ

## తెలంగాణలో కొత్త పార్కింగ్ పాలసీ





- అడ్డగోలుగా పార్క్ చేస్తే వాహనం వేలానికే!
- తెలంగాణలో కొత్త పార్కింగ్ పాలసీకి ప్రభుత్వ సన్నాహాలు
- అక్రమ పార్కింగ్ వాహనాలను స్వాధీనం చేసుకోనున్న అధికారులు
- టోయింగ్, పార్కింగ్ ఛార్జీలతో పాటు పాత చలాన్ల చెల్లింపు తప్పనిసరి
- నిర్ణీత గడువులోగా తీసుకోకపోతే వాహనాల వేలం
- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రవాణా శాఖ ముసాయిదా రూపకల్పన

**హైదరాబాద్ :** తెలంగాణలో వాహనాల పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమిస్తోంది. రోడ్లపై అడ్డగోలుగా వాహనాలు నిలపడం, రోజుల తరబడి వదిలేయడం వంటి - మిగతా 2 లో

## వాహన కాన్వాయ్‌ను తగ్గించుకోనున్న సీఎం రేవంత్ రెడ్డి

- మోదీ పొదుపు మంత్రం
- చమురు వినియోగంపై పొదుపు పాటించాలని ప్రధాని మోదీ పిలుపు
- ఆ దిశగా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రుల చర్యలు
- తన వాహన కాన్వాయ్‌ను కూడా తగ్గించాలని అధికారులకు సూచించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ :** చమురు పొదుపు విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఒక ముందడుగు వేసినట్లు తెలుస్తోంది. ఆయన తన కాన్వాయ్‌లోని వాహనాలను అవసరాన్ని బట్టి తగ్గించాలని అధికారులకు సూచించినట్లు సమాచారం. ఇందుకు అనుగుణంగా ఇంటిలిజెన్స్ ఉన్నతాధికారులు కసరత్తు ప్రారంభించారు. అయితే ప్రస్తుతం 9 వాహనాలతో సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్ కొనసాగుతుంది. చమురు పొదుపు వేళ అది 4 నుంచి 5 వాహనాల వరకు కుదిస్తారని అధికార వర్గాల నుంచి విశ్వసనీయ - మిగతా 2 లో

# సంపాదకీయం

## పొదుపు కాలం

ఎన్నికల హోరు సద్దుమణిగి, రాష్ట్రాలన్నిటా ప్రభుత్వాల ఏర్పాటు పూర్తికావస్తున్న దశలో ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం దేశ పౌరులనుద్దేశించి ఒక హెచ్చరిక లాంటి హితోపదేశం చేశారు. పశ్చిమాసియా యుద్ధ పర్యవసానంగా ఏర్పడిన సంక్షోభాన్ని అధిగమించటానికి కోవిడ్ కాలంలో అనుసరించిన పొదుపు చర్యలు తప్పనిసరంటూ పౌరులకు సూచించారు. ఆయన చెప్పినవాటిల్లో వర్క్ ఫ్రం హోం, ప్రజారవాణా వ్యవస్థల వినియోగం, ఏడాదిపాటు బంగారం కొనుగోళ్ల నిలిపివేత, విదేశీ ప్రయాణాలు మానుకోవటం, రైతులు యూరియా వాడకాన్ని తగ్గించటం వంటివి ఉన్నాయి. ఇందులో చాలా వరకూ పాటించదగ్గవే. దీనికితోడు 'పర్యావరణ పరిరక్షణ' కోసం ప్రతి ఆదివారం పెట్రోల్ బంక్‌లు మూసేస్తారు. సోమవారం వెల్లడైన వివరాలనుబట్టి చమురు సంస్థలు రోజూ రూ. 1,700 కోట్లు నష్టపోతున్నాయని తెలుస్తోంది. గత పది రోజుల్లో మొత్తంగా నష్టాలు రూ. లక్ష కోట్ల మేర ఉన్నాయనీ దాని సారాంశం. నిజానికి ఎన్నికల ప్రచారపర్వం మధ్యలో మోదీ ఒకసారి చూచాయగా పరిస్థితి తీవ్రతను చెప్పారు. కానీ ఎన్నికల అనంతరం పెట్రో ధరలు భారీగా పెరుగుతాయనీ, పర్యవసానంగా అన్ని సరుకుల ధరవరలూ ఆకాశాన్నంటుతాయనీ విపక్షాలు ప్రచారం చేయటంతో బీజేపీ బెంబేలుపడి ఇక దాని జోలికిపోలేదు. దేశ ప్రజల్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ భయాందోళనలకు గురి చేస్తున్నారని ఆ పార్టీ ఆరోపించింది. పశ్చిమాసియా ఉద్రిక్తత ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను బెంబేలెత్తిస్తోంది. హోర్మూజ్ జలసంధిని ఇరాన్, అమెరికాలు దిగ్బంధించటంతో ఇంధన సరఫరా నిలిచిపోయింది. మన దేశం మాత్రమే వీటన్నిటికీ అతీతంగా మనుగడ సాగిస్తుందనీ, మన ఆర్థిక వ్యవస్థ అన్నిటినీ తట్టుకోగలదనీ భావించటం అమాయకత్వం. చైనా మొదలుకొని ఆస్ట్రేలియా, ఫిలిప్పీన్స్, శ్రీలంక తదితర దేశాలు ఇప్పటికే రక రకాల చర్యలు అమల్లోకి తెచ్చాయి. చమురు ఎగుమతులన్నీ ఆపేయాలని దేశంలోని చమురుశుద్ధి కర్మాగారాలను చైనా ఆదేశించటంతోపాటు పెట్రో ధరల్ని కూడా పెంచింది. జెట్ ఇంధనం ధరలు పెరగటంతో అక్కడి ఎయిర్‌లైన్స్ సంస్థలు పలు సర్వీసుల్ని నిలి పేశాయి. ఫిలిప్పీన్స్ మార్చిలోనే జాతీయ ఆత్యయిక స్థితిని ప్రకటించింది. వారానికి నాలుగు రోజుల పనిదినాల్ని ప్రకటించింది. ఆస్ట్రేలియాలో కొన్ని రాష్ట్రాలు ప్రజా రవాణా వ్యవస్థను ఉచిత సర్వీసుగా మార్చటం లేదా టికెట్ ధరలు తగ్గించటం వంటి చర్యలు తీసుకున్నాయి. సొంత వాహనాల వాడకం తగ్గించటమే దీని ఉద్దేశం. శ్రీలంక కూడా వారానికి నాలుగు రోజుల పనివిధానం ప్రకటించి, వారానికి ఒకరోజు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటించటంతోపాటు ఇంధనంపై రేషన్ విధించింది. హోర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్, అమెరికా పంతాలకు పోవటంతో 1,500 నౌకలు నిలిచిపోయాయి. అందులో మన నౌకలు 13 వరకూ ఉన్నాయి. తాజాగా ఇరాన్ ప్రతిపా దనల్ని అమెరికా తోసిపుచ్చడంతో యుద్ధం ఇప్పట్లో సద్దుమణుగుతుందన్న ఆశ అడుగంటింది. ఉన్నకొద్దీ పరిస్థితి ముదరవచ్చు. అందుకే ప్రధాని చెప్పిన పొదుపు చర్యలు తక్షణ కర్తవ్యం. అయితే ఈ ఆచరణ ప్రభుత్వాలపరంగా మొదలుకావాలి. ఆర్భాటాల్లేకుండా శంకుస్థాపనలూ, ప్రారంభోత్సవాలూ ముగించటం, సాధ్యమైనంతవరకూ ప్రత్యేక విమానాల వాడకం ఆపేయటం, సీఎంలు, మంత్రుల కాన్వాయ్‌లలో పదులకొద్దీ వాహనాల వినియోగం వంటివి విరమించుకోవాలి. ఇక ఏపీ వరకూ చూస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌ల నివాసాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. వారాంతంలో ప్రత్యేక విమానాల్లో వచ్చి వెళ్తుంటారు. ఇలాంటి దుబారా అవసరమా?మన దిగుమతుల్లో బంగారం, చమురు సింహభాగం ఆక్రమిస్తాయి. 202526లో బంగారం దిగుమతుల విలువ 7,200 కోట్ల డాలర్లు. మనకు అవసరమైన చమురులో 90 శాతంమేర దిగుమతి చేసుకుంటున్నాం. మొన్న ఏప్రిల్ 24కు మన విదేశీ మారకద్రవ్య నిల్వలు 69,000 కోట్ల డాలర్లయితే, ఒక్క వారంలో అంటే... ఈనెల 1 నాటికి అందులో 779 కోట్ల డాలర్లమేర హరించుకుపోయాయి. ఇదే వరస కొనసాగితే సంక్షోభం మరింత తీవ్రమవుతుంది. అయితే ఏమేరకు పొదుపు అవసరమనేది కూడా చూసుకోవాలి. అది మితిమీరినా ఆర్థికవ్యవస్థకు చేటు తప్పదు. కనుక సమతుల్యత అత్యవసరం.

# కర్ణాటకలో హిజాబ్‌పై నిషేధం ఎత్తివేత

మొదటిపేజీ తరువాయి - కర్ణాటకలోని పాఠశాలల్లో హిజాబ్ వివాదంపై కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై విద్యార్థులు హిజాబ్‌తో పాటు జనివారం, తలపాగా వంటి మత, సంప్రదాయ చిహ్నాలను ధరించేందుకు అనుమతినిచ్చింది. ఈ మేరకు 2022లో గత బీజేపీ ప్రభుత్వం జారీ చేసిన నిషేధ ఉత్తర్వులను రద్దు చేసింది. విద్యాశాఖ ఖరారు చేస్తున్న కొత్త నిబంధనల ప్రకారం విద్యార్థులు తమ యూనిఫాంతో పాటు జనివారం, తలపాగా, రుద్రాక్ష, శివధార, హిజాబ్, స్కార్ఫ్ వంటివి ధరించి తరగతులకు, పరీక్షలకు హాజరుకావచ్చు. విద్యాసంస్థల్లో క్రమశిక్షణతో పాటు, విద్యార్థుల మత, సాంస్కృతిక పద్ధతులకు గౌరవం ఇచ్చేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ



నిర్ణయంపై విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప మాట్లాడుతూ పిల్లల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించినట్లు తెలిపారు. ఏప్రిల్ 24న ఒక విద్యార్థి జనివారాన్ని పరీక్ష హాలులో బలవంతంగా తీయించిన ఘటన తర్వాత దీనిపై చర్చ జరిగిందని ఆయన వివరించారు. "సంప్రదాయ, మతపరమైన ఆచారాల వల్ల పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదు. అందుకే ఈ మార్గదర్శకాలు రూపొందించాం" అని ఆయన అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. 2022లో కొందరు ముస్లిం విద్యార్థినులు హిజాబ్ ధరించి తరగతులకు రావడంపై అభ్యంతరాలు రావడంతో అప్పటి బీజేపీ ప్రభుత్వం యూనిఫామ్ తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తర్వాత కర్ణాటక హైకోర్టు కూడా ప్రభుత్వ ఉత్తర్వులను సమర్థిస్తూ, హిజాబ్ ఇస్లాంలో తప్పనిసరి మతపరమైన ఆచారం కాదని తీర్పు ఇచ్చింది.

# హిందువులకు క్షమాపణ చెప్పిన కమెడియన్ అలీ



మొదటిపేజీ తరువాయి - టాలీవుడ్ సీనియర్ కమెడియన్ అలీ, తాను నటించిన ఒక వాణిజ్య ప్రకటనపై చెలరేగిన వివాదంపై స్పందించారు. హిందూ సమాజానికి, మనోభావాలు దెబ్బతిన్న ప్రతి ఒక్కరికీ ఆయన బహిరంగంగా క్షమాపణలు తెలిపారు. ఘర్ సోప్ కోసం ఆయన చేసిన ప్రకటనలో హిందూ మత విశ్వాసాలను అవమా నించేలా దృశ్యాలు ఉన్నాయంటూ తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో అలీ ఈ మేరకు వివరణ ఇచ్చారు. ఘర్ సోప్ కోసం రూపొందించిన వాణిజ్య ప్రకటనలో నటుడు అలీ ఒక పూజ గదిలో కూర్చుని, ఒక సబ్బు బిళ్లకు లక్ష్మీ పూజ చేస్తున్నట్లు చిత్రీకరించారు. పూలు, ఇతర పూజా సామగ్రితో సబ్బును ఆరాధిస్తూ, నేపథ్యంలో లక్ష్మీదేవికి సంబంధించిన భక్తి గీతాలు వినిపించడం తీవ్ర అభ్యంతరాలకు దారితీసింది. పవిత్రమైన లక్ష్మీ పూజను ఒక సాధారణ సబ్బు ఉత్పత్తికి వాణిజ్య ప్రయోజనాల కోసం ఉపయోగించడం హిందూ ఆచారాలను అపహాస్యం చేయడమేనని పలు హిందూ సంఘాలు, నెటిజన్లు ఆరోపించారు. ఈ ప్రకటన సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో, దానిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. వాణిజ్య ప్రచారం కోసం మతపరమైన నమ్మకాలను కించపరచడం సరికాదంటూ బాయ్‌కాట్ పిలుపులు కూడా వచ్చాయి. దీంతో వివాదం పెద్దది కావడంతో అలీ స్పందించక తప్పలేదు. ఈ నేపథ్యంలో ఒక వీడియో సందేశాన్ని విడుదల చేసిన అలీ, "నా ప్రకటన వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే నన్ను క్షమించండి. ఏ మతాన్ని గానీ, వారి నమ్మకాలను గానీ కించపరిచే ఉద్దేశం నాకు ఎప్పుడూ లేదు," అని విజ్ఞప్తి చేశారు. ఆ యాడ్ ఒక పాత సినిమాలోని సన్నివేశం స్ఫూర్తితో తీశారని, అయినా ప్రజల మనోభావాలను గౌరవిస్తూ సదరు ప్రకటనను తక్షణమే తొలగించాలని ఘర్ సోప్ యాజమాన్యాన్ని తాను కోరినట్లు అలీ వివరించారు. అలీ క్షమాపణ చెప్పడంతో ఈ వివాదం కొంతవరకు సద్దుమణిగినా, వాణిజ్య ప్రకటనలలో మతపరమైన అంశాల వినియోగంపై ఈ సంఘటన మరోసారి చర్చకు దారితీసింది.

# హంటావైరస్‌కు విరుగుడు సిద్ధం

మొదటిపేజీ తరువాయి - అర్జెంటీనా నుంచి యూరప్ వెళ్తున్న ఓ క్రూయిజ్ షిప్‌లో ప్రాణాంతక హంటావైరస్ కలకలం రేపింది. ఈ ఘటనలో పలువురు మరణించగా, మరికొందరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. ఈ పరిణామం ఏళ్ల క్రితమే ఈ వైరస్‌కు విరుగుడు కనుగొనే అంచున నిలిచి, నిధుల కొరతతో వెనకడుగు వేసిన ఓ శాస్త్రవేత్త పరిశోధనను మళ్లీ ప్రపంచం ముందు నిలిపింది. చిలీకి చెందిన ఇమ్యూనోవైరాలజీ శాస్త్రవేత్త డాక్టర్ బరియా, ఆమె బృందం 2016 లోనే హంటావైరస్‌ను నిర్వీర్యం చేసే యాంటీబాడీలను అభివృద్ధి చేయడంలో కీలక పురోగతి సాధించారు. ఈ వైరస్ సోకిన ప్రతి ముగ్గురిలో ఒకరిని బలి తీసుకుంటుంది. బరియా బృందం అభివృద్ధి చేసిన యాంటీబాడీలు ప్రయోగశాలలో వైరస్‌ను పూర్తిగా నిర్వీర్యం చేశాయి. జంతువులపై జరిపిన ప్రయోగా ల్లోనూ అద్భుత`మైన ఫలితాలు వచ్చాయి. ఊపిరితిత్తుల నుంచి ఇన్‌ఫెక్షన్‌ను పూర్తిగా తొలగించగల శక్తి ఈ యాంటీబాడీలకు ఉన్నట్టు తేలింది. దీంతో, మానవులపై క్లినికల్ ట్రయల్స్ ప్రారంభిం చేందుకు అంతర్జాతీయ భాగస్వాములతో కలిసి పనిచేయడానికి వారు సిద్ధమయ్యారు. అయితే, దీనికి సుమారు 7 మిలియన్ డాలర్లనేరీ మొత్తం అవస`రమైంది. అంతర్జాతీ య నిధుల కోసం ప్రయత్నిస్తున్న సమయంలోనే కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని చుట్టుముట్టింది. దీంతో శాస్త్రవేత్తల దృష్టి, ప్రభుత్వాల నిధులు అన్నీ కరోనా వైపు మళ్లాయి. ఫలితంగా, హంటా వైరస్‌పై జరగాల్సిన కీలక పరిశోధన నిలిచిపోయింది. ప్రస్తుతం వెలుగులోకి వచ్చిన హంటా వైరస్ 'ఆండీస్' జాతికి చెందింది. ఇది మనిషి నుంచి మనిషికి వ్యాపి ంచే ఏకైక హంటావైరస్ కావడంతో దీనిపై ఆందోళన ఎక్కువగా ఉంది. చిలీ, అర్జెంటీనా దేశాల్లో ఈ వైరస్ ప్రభావం ఎక్కువ. ఒక్క 2026లోనే చిలీలో 39 కేసులు, 13 మరణాలు నమోదయ్యాయి. "నిధులు, వనరుల కొరతే మా పరిశోధనలకు ప్రధాన అడ్డంకిగా మారింది. ఇప్పుడు నిధులు సమకూరినా, మేం ఆగిన చోట నుంచి మళ్లీ మొదలుపెట్టడానికి కనీసం 12 నుంచి 24 నెలల సమయం పడుతుంది" అని డాక్టర్ బరియా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం క్రూయిజ్ షిప్ ఘటనతో ఈ వైరస్‌పై మళ్లీ ప్రపంచవ్యాప్తంగా చర్చ మొదలైంది. అయితే, చేతికి వచ్చినట్టే వచ్చి, అందుబాటులో ఉండాల్సిన చికిత్స కేవలం నిధుల కొరత కారణంగా అందు బాటులోకి రాకపోవడం ఆందోళన కలిగించే విషయం.

# అది అగ్నిపర్వతమా, కాదా?

మొదటిపేజీ తరువాయి - తము మాసిఫ్ అనేది ఒకే కేంద్రం నుంచి లావా విస్తరించి ఏర్పడిన అతిపెద్ద అగ్నిపర్వత కవచం అని శాస్త్రవేత్తలు ప్రకటించారు. దీని విస్తీర్ణం దాదాపు అమెరికాలోని న్యూ మెక్సికో రాష్ట్రమంత ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణతో భూమిపై ఇంతటి భారీ అగ్నిపర్వత వ్యవస్థలు కూడా ఏర్పడగలవని ప్రపంచం ఆశ్చర్యపోయింది. అయితే, 2019లో అదే 'నేచర్ జియోసైన్స్' పత్రికలో ప్రచురితమైన మరో అధ్యయనం ఈ సిద్ధాంతాన్ని తలకిందులు చేసింది. అయస్కాంత వైరుధ్యాలను విశ్లేషించిన శాస్త్రవేత్తలు, తము మాసిఫ్ ఒకే అగ్నిపర్వత బిలం నుంచి ఏర్పడలేదని నిర్ధారించారు. లావా ఘనీభవించేటప్పుడు భూమి యొక్క అయస్కాంత క్షేత్రానికి అనుగుణంగా శిలల్లో అయస్కాంత చారలు ఏర్పడతాయి. ఈ చారలను విశ్లేషించినప్పుడు, తము మాసిఫ్ ఒకే కేంద్రం నుంచి కాకుండా, సముద్ర గర్భం విస్తరించే ప్రక్రియలో భాగంగా ఏర్పడిందని వారు కనుగొన్నారు. అంటే ఇది కేవలం అగ్నిపర్వత చర్య కాదని, భూమి యొక్క టెక్టోనిక్ ప్రక్రియల కలయిక ఫలితమని తేలింది. ఈ వివాదం ఉన్నప్పటికీ, తము మాసిఫ్ ప్రాముఖ్యత ఏమాత్రం తగ్గలేదు. ఇది ఒకే అగ్నిపర్వతం కాకపోయినా, భూ గ్రహం మీద ఉన్న అతిపెద్ద అగ్నిపర్వత నిర్మాణాలలో ఒకటిగా నిలుస్తుంది. ప్రారంభ అధ్యయనంలో పాలుపంచుకున్న హ్యూస్టన్ విశ్వవిద్యాలయానికి చెందిన భూగర్భ శాస్త్రవేత్త విలియం సేగర్, ఈ వివాదం శాస్త్రీయ జ్ఞానం ఎలా అభివృద్ధి చెందుతుందో చూపిస్తుందని అన్నారు. ఒక ఆధారం ఒక పరికల్పనకు దారితీస్తే, కొత్త ఆధారం దానిని ఎలా సవరించి పూర్తి చిత్రాన్ని అందిస్తుందో చెప్పడానికి తము మాసిఫ్ ఒక ఉదాహరణ అని ఆయన వివరించారు. ముగింపుగా, తము మాసిఫ్ సులభమైన వర్గీకరణకు లొంగని ఒక సంక్లిష్ట నిర్మాణం. పసిఫిక్ సముద్రం అడుగున ఇంకా వెలుగులోకి రాని ఎన్నో అద్భుతాలు ఉన్నాయని చెప్పడానికి ఇది ఒక నిలువెత్తు నిదర్శనం.

# వారంలో ఒక రోజు 'నో వెహికిల్ డే'

మొదటిపేజీ తరువాయి -

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాబోయే క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమాజం సిద్ధంగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ ముందుజాగ్రత్త చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల వల్ల ఇంధన దిగుమతులు, విదేశీ మారక ద్రవ్యంపై తీవ్ర ఒత్తిడి పడుతోందని, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులకు ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని మంత్రి వివరించారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, పొదుపు చర్యలు పాటించడం ద్వారా దేశానికి మేలు చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ పొదుపు చర్యలు తొలుత ప్రజాప్రతినిధులు, అధికారుల నుంచే ప్రారంభం కావాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని పార్థసారథి తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ కాన్వాయ్‌లలో వాహనాల సంఖ్యను గణనీయంగా తగ్గించుకోవాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలను పూర్తిగా రద్దు చేసుకోవాలన్నారు. వీలైతే ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలని, సమీప ప్రాంతాలకు వెళ్లేటప్పుడు కార్లకు బదులుగా నడక లేదా సైకిల్‌ను ఆశ్రయించాలని సీఎం కోరారు. వారానికి ఒక రోజు (శుక్రవారం) 'నో వెహికల్ డే' పాటించాలని, ఆ రోజు వాహనాలు వినియోగించకుండా వర్చువల్ విధానంలో సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు. అధికారులు కూడా వాహనాలను షేర్ చేసుకోవడం ద్వారా ఇంధనాన్ని ఆదా చేయాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఇంధన వినియోగంపై వారానికోసారి సమీక్షించాలని, కొత్తగా కొనుగోలు చేసే వాహనాలు ఎలక్ట్రిక్ (ఈవీ) వాహనాలే అయి ఉండాలని క్యాబినెట్ నిర్ణయించింది. ప్రజలు కూడా ఈ సంక్షోభ సమయంలో బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి కోరారు. విహారయాత్రల కోసం విదేశాలకు వెళ్లే బదులు స్వదేశీ పర్యాటకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. బంగారం కొనుగోళ్లపై మోజు తగ్గించుకోవాలని, దీనివల్ల ఏటా వేల కోట్ల డాలర్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుందని అన్నారు. "స్టెప్ ఫర్ ది నేషన్" పేరుతో నడక, సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించేందుకు ప్రచార కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయి ంచినట్లు మంత్రి తెలిపారు. ముఖ్యంగా ఇంధన, వ్యవసాయ రంగాల్లో కీలక మార్పులకు శ్రీకారం చుట్టాలని సీఎం ఆదేశించారన్నారు. శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు 'పీఎం సూర్యఘర్', 'కుసుమ్' వంటి సౌర విద్యుత్ పథకాలను మరింత వేగవంతం చేయాలని ఇంధన శాఖను ఆదేశించినట్లు చెప్పారు. ప్రస్తుతం లక్షల మందికి మాత్రమే చేరిన ఈ పథకాలను విస్తృతం చేసేందుకు అవసరమైన పరికరాల తయారీదారులతో, సప్లై చైన్‌తో చర్చలు జరపాలని సూచిం చారన్నారు. అలాగే, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) వంటి ప్రత్యామ్నాయ ఇంధన ప్లాంట్ల ఏర్పాటుకు భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారన్నారు. వ్యవసాయ రంగంలో రసాయనిక ఎరువుల వాడకం విపరీతంగా పెరిగిపోయిందని, ముఖ్యంగా యూరియా వినియోగంలో రైతుల మధ్య చాలా వ్యత్యాసం ఉందని పార్థసారథి ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు రైతులు ఎకరానికి రెండు బస్తాలు వాడుతుంటే, మరికొందరు మూడు, నాలుగు బస్తాలు వాడుతున్నారని, ఇది శాస్త్రీయంగా సరైంది కాదన్నారు. అధిక దిగుబడి కోసం కెమికల్స్ వాడకం వల్ల భూసారం దెబ్బతింటోందని, దీన్ని తగ్గించేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖకు సీఎం సూచించారని తెలిపారు. దీనికి ప్రత్యామ్నాయంగా వచ్చిన 'నానో యూరియా' వాడకాన్ని ప్రోత్సహించాలని కోరారు. డ్రోన్ల సహాయంతో నానో యూరియాను పొలం అంతటా సమానంగా చల్లడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని, రైతులు ఈ దిశగా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ చర్యలన్నీ ప్రజలను భయపెట్ట డానికి కాదని, కేవలం సంభావ్య సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి సమాజాన్ని సన్నద్ధం చేయడానికేనని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. "రాబోయే ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి తప్ప, ఆదాయం తగ్గిపోతుందని ఆలోచిం చకూడదు. దేశ ప్రయోజనాలే ముఖ్యం" అని ఆయన పేర్కొన్నారు. ఇంధన పొదుపు వల్ల రాష్ట్రానికి వచ్చే పన్ను ఆదాయం తగ్గవచ్చనే ప్రశ్నకు ఆయన ఈ విధంగా సమాధానమిచ్చారు.( ప్రభుత్వం ఇతర మార్గాల్లో ఆదాయాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తోందని, త్వరలోనే రాష్ట్రానికి రూ. 1.5 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు రాబోతున్నాయని తెలిపారు. ఈ పొదుపు చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐ&పీఆర్ శాఖ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని మంత్రి కొలుసు పార్థసారథి వివరించారు.

## వాహన కాన్వాయ్‌ను తగ్గించుకోనున్న సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి - సమాచారం. మరిన్ని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఆదర్శంగా మోదీ ఆలోచన : చమురు వినియోగం సాధ్యమైనంత తగ్గించాలని, వర్క్ ఫ్రం హోం బెటర్ ఆప్షన్ అని ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో మోదీ ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇంధనాన్ని పొదుపు చేసే ప్రయత్నంలో భాగంగా స్వయంగా దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. తన అధికారిక (ప్రధానమంత్రి) కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను దాదాపు సగానికి తగ్గించారు. అదే విధంగా బంగారం కొనుగోళు ,, ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై ఆసక్తికరంగా ప్రసంగించిన విషయం తెలిసిందే. గవర్నర్ కాన్వాయ్ కుదింపు : ఇంధన వాడకాన్ని తగ్గించాలన్న ప్రధాని పిలుపు మేరకు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా తన కాన్వాయ్‌లోని వాహనాలను సగానికి పైగా తగ్గించాలని ఆదేశించారు. సీఎం, మంత్రులు కూడా కాన్వాయ్‌ను తగ్గించుకోవాలన్న ఆయన స్వదేశీ వస్తువుల వినియోగంపై దృష్టి సారించాలని అన్నారు. చర్యలు పాటిస్తున్న మంత్రులు : దీంతో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వాహన కాన్వాయ్ తగ్గింపు చర్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. తమ కాన్వాయ్‌లలో ఉపయోగించే వాహనాల సంఖ్యను తగ్గించాలని ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఇకపై జిల్లాల్లో పర్యటించేటప్పుడూ కాన్వాయ్‌లలోని వాహనాలను సగం తగ్గించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రులు, ఇతర వీఐపీలూ సాధ్యమైనంత తక్కువ వాహనాలను వినియోగించి చమురు పొదుపు అంశాన్ని చూడాలని సూచించారు. మార్గదర్శకాలు జారీ చేసిన మహారాష్ట్ర : ఇప్పటికే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్ కాన్వాయ్‌లోని వాహనాలను తగ్గించుకున్నారు. మరోవైపు మహారాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా కఠిన నిర్ణయాలు తీసుకుంటుంది. ఉన్నతాధికారులతో సహా ప్రజాప్రతినిధులు చమురు పొదుపు చర్యలు పాటించాలని మార్గదర్శకాలు జారీ చేసింది.

# రాయలసీమ ఇకపై 'రక్షణ సీమ'

మొదటిపేజీ తరువాయి - 'ఉద్యాన సీమ'గా వర్తమానంలో నిలిచిన ఈ ప్రాంతం, భవిష్యత్తులో 'రక్షణ సీమ'గా సరికొత్త అధ్యాయాన్ని లిఖించబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవతో రక్షణ, డ్రోన్ రంగాల్లో వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు రాయలసీమ వేదిక కానుంది. ఇందులో భాగంగా, శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఏఎంసీఏ ప్రాజెక్టుకు అంకురార్పణ జరగనుంది దేశ రక్షణ వ్యవస్థలో గేమ్ ఛేంజర్‌గా భావిస్తున్న అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ) ప్రాజెక్టుకు పుట్టపర్తిలో పునాది రాయి పడనుంది. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ), డీఆర్‌డీఓ సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపడుతున్నాయి. సుమారు రూ.15,803 కోట్ల భారీ బడ్జెట్‌తో, 650 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఈ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ ప్రాజెక్టులో భాగంగా, భారతదేశపు మొట్టమొదటి 5వ తరం స్టెల్త్ మల్టీ-రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను అభివృద్ధి చేస్తారు. స్టెల్త్ టెక్నాలజీ, ట్విన్ ఇంజిన్, సూపర్ క్రూయిజ్ వంటి అత్యాధునిక సామర్థ్యాలు ఈ యుద్ధ విమానాల ప్రత్యేకత. కేవలం తయారీనే కాకుండా, వాటి టెస్టింగ్ కూడా పుట్టపర్తిలోనే చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా 7,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. దీనికి అనుబంధంగా వచ్చే ఇతర పరిశ్రమల ద్వారా మరో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉందని, దీనికోసం ప్రభుత్వం మరో 400 ఎకరాలు కేటాయించింది. పుట్టపర్తి ప్రాజెక్టుతో పాటు, కర్నూలు జిల్లాలో నిర్మిస్తున్న 'డ్రోన్ సిటీ' ద్వారా దేశంలోనే అత్యుత్తమ డ్రోన్ ఎకోసిస్టమ్‌ను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. రాయలసీమ, ప్రకాశం జిల్లాల పరిధిలో రక్షణ, డ్రోన్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఇందులో భాగంగా ఏఎంసీఏ ప్రాజెక్టుతో పాటు మరో 12 ప్రాజెక్టులకు కూడా శుక్రవారం శంకుస్థాపన జరగనుంది. వీటిలో 4 డిఫెన్స్ ప్రాజెక్టులు కాగా, 8 డ్రోన్ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ 12 ప్రాజెక్టుల ద్వారా అదనంగా రూ.4,145 కోట్ల పెట్టుబడులు, 6,071 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

మరో 12 ప్రాజెక్టుల వివరాలు:

కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్: రూ.1430 కోట్ల పెట్టుబడి, 565 మందికి ఉపాధి

భారత్ డైనమిక్స్ లిమిటెడ్: రూ.489 కోట్ల పెట్టుబడి, 500 మందికి ఉపాధి

హెచ్ఎఫ్ సీఎల్: రూ.1040 కోట్ల పెట్టుబడి, 870 మందికి ఉపాధి

ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్: రూ.500 కోట్ల పెట్టుబడి, 2050 మందికి ఉపాధి

అల్గోబాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్: రూ.34 కోట్ల పెట్టుబడి, 52 మందికి ఉపాధి

డ్రోగో డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్: రూ.255 కోట్ల పెట్టుబడి, 850 మందికి ఉపాధి

డ్రోన్ ల్యాబ్ టెక్నాలజీస్: రూ.5 కోట్ల పెట్టుబడి, 14 మందికి ఉపాధి

హెచ్ సి రోబోటిక్స్: రూ.100 కోట్ల పెట్టుబడి, 500 మందికి ఉపాధి

సెన్స్ ఇమేజ్ టెక్నాలజీస్: రూ.68 కోట్ల పెట్టుబడి, 45 మందికి ఉపాధి

ఎయిర్ పేస్ ఇండస్ట్రీస్: రూ.100 కోట్ల పెట్టుబడి, 150 మందికి ఉపాధి

జేడీకే ఫ్లై డ్రోన్ వరల్డ్: రూ.114 కోట్ల పెట్టుబడి, 350 మందికి ఉపాధి

లాట్రిక్ ఎయిరో స్పేస్: రూ.10 కోట్ల పెట్టుబడి, 125 మందికి ఉపాధి

ఈ ప్రాజెక్టులు మడకశిర, దొనకొండ, నెల్లూరు, కర్నూలు డ్రోన్ సిటీల్లో ఏర్పాటవుతాయి. ఈ భారీ ప్రాజెక్టులతో రాయలసీమ పారిశ్రామిక ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. సాగునీటి ప్రాజెక్టులతో పాటు ఇలాంటి భారీ పరిశ్రమల ఏర్పాటుతో వెనుకబడిన ప్రాంతమనే ముద్రను చెరిపేసి, 'రక్షణ సీమ'గా సరికొత్త చరిత్రను లిఖించబోతోంది.

# తెలంగాణలో కొత్త పార్కింగ్ పాలసీ

మొదటిపేజీ తరువాయి - చర్యలతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పాటు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ కొత్త పార్కింగ్ పాలసీ ముసాయిదాను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రూపుదిద్దుకున్న ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే, వాహనదారుల జేబుకు చిల్లు పడటమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వాహనాన్ని కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. ఈ ముసాయిదాలోని నిబంధనల ప్రకారం ఇకపై ఎక్కడపడితే అక్కడ వాహనాన్ని పార్క్ చేస్తే కేవలం జరిమానాతో వదిలిపెట్టరు. ట్రాఫిక్‌కు ఇబ్బందిగా, ఫుట్‌పాత్‌లపై, నో పార్కింగ్ జోన్లలో ఉన్న వాహనాలను అధికారులు వెంటనే టోయింగ్ చేసి స్వాధీనం చేసుకుంటారు. వాహన యజమాని తన బండిని తిరిగి పొందాలంటే టోయింగ్ ఛార్జీలు, వాహనాన్ని యార్డులో ఉంచినన్ని రోజులకు రోజువారీ పార్కింగ్ ఫీజు చెల్లించాలి. అంతేగాక ఆ వాహనంపై ఉన్న పెండింగ్ చలాన్లు, ఇతర జరిమానాలు మొత్తం చెల్లించిన తర్వాతే వాహనాన్ని అప్పగిస్తారు. ఈ కొత్త విధానంలో అత్యంత కీలకమైన అంశం వాహనాల వేలం. అధికారులు స్వాధీనం చేసుకున్న వాహనాన్ని నెల నుంచి 45 రోజుల్లోగా యజమాని క్లెయిమ్ చేసుకోకపోతే, ఆ వాహనాన్ని ప్రభుత్వపరం చేసి బహిరంగ వేలం వేసే అధికారం అధికారులకు ఉంటుంది. ఇలా స్వాధీనం చేసుకున్న వాహనాలను భద్రపరిచేందుకు పీపీపీ పద్ధతిలో ప్రత్యేక పార్కింగ్ యార్డులు ఏర్పాటు చేయాలని కూడా రవాణా శాఖ ప్రతిపాదించింది. నిర్బంధించిన వాహనాలకు విధించే రోజువారీ పార్కింగ్ ఫీజులను కూడా ముసాయిదాలో స్పష్టంగా పేర్కొన్నారు. ప్రాంతాలను బట్టి ఈ ఛార్జీలు మారతాయి. ద్విచక్ర వాహనానికి రోజుకు రూ.20 నుంచి రూ.30, ఆటోకు రూ.35 నుంచి రూ.50, కారుకు రూ.60 నుంచి రూ.80, బస్సు లేదా లారీకి రూ.200 నుంచి రూ.300 వరకు వసూలు చేయాలని ప్రతిపాదించారు. ప్రస్తుతం ముసాయిదా దశలో ఉన్న ఈ పాలసీని ప్రభుత్వం ఆమోదించిన తర్వాత ప్రజల నుంచి సూచనలు, అభ్యంతరాలు స్వీకరించి తుది మార్పులతో అమలు చేయనుంది.

# మంత్రి సీతక్కకు కవిత విజ్ఞప్తి



మొదటిపేజీ తరువాయి - మంత్రి సీతక్కకు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక విజ్ఞప్తి చేశారు. ఆమె శాఖలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలని కోరారు. స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ మేరకు కవిత 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. మహిళల ఆర్థిక సాధికారతకు తోడ్పాటునివ్వాల్సిన స్త్రీనిధి సంస్థ అక్రమార్కులకు అడ్డంగా మారిందని ఆరోపించారు. సంస్థను తన గుప్పెట్లో పెట్టుకుని అనేక అక్రమాలకు కారకుడైన ఎండీ, ఇప్పుడు దొడ్డిదారిన సంస్థకు ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పదవిని కొట్టేయడానికి స్కెచ్ వేశారని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దల అండదండలతో ఈ నెల 16వ తేదీన స్త్రీనిధి ఉద్యోగుల సమావేశంలో ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పోస్టును తీసుకోవడానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని పేర్కొన్నారు. సదరు ఎండీ పదవీకాలం ఈ నెల 23వ తేదీతో ముగియనుందని, దీంతో ఆయన సంస్థను ఎలాగైనా తన అధీనంలోనే ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమార్కులను దొడ్డిదారిలో కీలక పోస్టుల కొనసాగించేందుకు ఎంతకైనా దిగజారుతోందని విమర్శించారు. తన శాఖలో జరుగుతున్న అక్రమాలపై మంత్రి సీతక్క స్పందించాలని కోరారు. స్త్రీ నిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్త్ర నిధిలో నియామకాలు పారదర్శకంగా జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.

# గూడ్స్ వాహనాల్లో ప్రయాణికుల రవాణాపై కఠిన చర్యలు

## జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్







**కాకినాడ,మే14.అక్షర టైమ్స్:**-ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకుని కాకినాడ జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేని గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను తరలిస్తున్న ఆటోలు, వ్యానులు, లారీలు, ట్రాక్టర్లు మరియు ఇతర వాహనాలపై కాకినాడ జిల్లా పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న వాహనాలను గుర్తించి డ్రైవర్లకు అక్కడికక్కడే కౌన్సిలింగ్ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రయాణికులను తరలిస్తున్న వాహనాలకు ఈ-చలానాల రూపంలో జరిమానాలు విధించారు. ముఖ్యంగా పెళ్లిళ్లు, శుభకార్యాలు, ఊరేగింపులు మరియు ఇతర కార్యక్రమాలకు జనాలను గూడ్స్ వాహనాల్లో తరలిస్తున్న ఘటనలపై ప్రత్యేక దృష్టి సారించారు. గూడ్స్ వాహనాలు సరుకు రవాణా కోసం మాత్రమే ఉద్దేశించబడినవని, వాటిలో ప్రయాణించడం చట్టవిరుద్ధమేకాక ప్రమాదకరమని పోలీసులు హెచ్చరించారు. ప్రమాదాలు సంభవించిన సందర్భాల్లో గూడ్స్ వాహనాల్లో ప్రయాణించే వారికి తీవ్ర ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు తప్పనిసరిగా అనుమతులు ఉన్న బస్సులు, కార్లు, ఆటోలు వంటి ప్రయాణికుల రవాణా వాహనాలనే వినియోగించాలని, వాటిలో కూడా పరిమితికి మించి ప్రయాణించరాదని సూచించారు. అలాగే విద్యార్థులు, కూలీలు, మహిళలు మరియు గ్రామీణ ప్రాంత ప్రజలను అధిక సంఖ్యలో తరలిస్తున్న ఆటో డ్రైవర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, తరచుగా నిబంధనలు ఉల్లంఘించే వాహనాలను సీజ్ చేసి సంబంధిత ఆర్టీవో అధికారులకు అప్పగించాలని జిల్లా ఎస్పీ అన్ని పోలీస్ స్టేషన్ అధికారులను ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో తరచూ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్రాణ రక్షణే ప్రధాన లక్ష్యంగా పోలీసులు ఈ చర్యలు చేపడుతున్నారని, ప్రజలంతా సహకరించాలని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ కోరారు.

www.akshratimes.com



తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం

గ్రేటర్ హైదరాబాద్, ఈస్ట్ గోదావరి,
కాకినాడ జిల్లా, వెస్ట్ గోదావరి, ఏలూరు జిల్లా

## వార్షిక తనిఖీలలో భాగంగా గండేపల్లి పోలీస్ స్టేషన్ ను

# తనిఖీ చేసిన ఏలూరు రేంజ్ ఐజీ జివిజి.అశోక్ కుమార్





**కాకినాడ,మే14.అక్షర టైమ్స్:**-వార్షిక తనిఖీలలో భాగంగా ఏలూరు రేంజ్ ఐజీ జి.వి.జి. అశోక్ కుమార్, గండేపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. వారి వెంట జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, పెద్దాపురం డీఎస్పీ ఎబిజి తిలక్ ఉన్నారు.గండేపల్లి పోలీస్ సిబ్బంది ఐజికి గౌరవ వందనం సమర్పించగా, అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అక్కడ ఉన్న ప్రజలకు మహిళల భద్రత, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలు, డ్రగ్స్ వద్దు బ్రో మొదలైన కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. తదుపరి కేసు ఫైళ్లు, స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, మిస్సింగ్ కేసుల దర్యాప్తు పురోగతి తదితర అంశాలను సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. సి.సి.టి.ఎన్.ఎస్ (జజుబీూ) డేటా ఎంట్రీలను పరిశీలించిన ఐజీ రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఆదేశించారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని సూచించారు. రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచడంతో పాటు రాత్రి వేళల్లో గస్తీని మరింత ముమ్మరం చేసి నేర నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా పాత నేరస్తుల గుర్తింపును మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, మహిళల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ ఉపయోగాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈగల్ టీమ్‌తో సమన్వయం చేసుకుంటూ గంజాయి మాఫియాను, అక్రమ సారాయిను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పోలీస్ లాగిన్స్ వినియోగంలో మరింత ముందుండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వారి సమస్యలను ఓపికగా విని త్వరిత పరిష్కారం చూపడం ద్వారా 'ఫ్రెండ్లీ పోలీసింగ్' పై ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలని తెలిపారు. అలాగే స్టేషన్ ఆవరణలోని రిసెప్షన్ కౌంటర్, లాకప్ రూమ్, సిబ్బందికి కల్పిస్తున్న సౌకర్యాలు, పారిశుద్ధ్యం మరియు భద్రతా ఏర్పాట్లను స్వయంగా తనిఖీ చేసి అవసరమైన మార్గదర్శకాలు అందించారు.స్టేషన్ సిబ్బందికి స్వయంగా ఐజి , ఎస్పీ కొత్త హెల్మెట్లు అందజేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో జగ్గంపేట సిఐ బి.తిరుపతిరావు, గండేపల్లి ఎస్సై యు.వి. శివనాగబాబు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభావంతులకు ఘన సత్కారం







**కాకినాడ,మే14.అక్షర టైమ్స్:**-కాకినాడ పి.ఆర్. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో మెరిట్ సాధించిన విద్యార్థులకు గురువారం సన్మానం నిర్వహించారు.హైదరాబాద్లో స్థిరపడిన నగర ప్రముఖులు పాఠశాలను సందర్శించి విద్యార్థులను అభినందించారు.విద్యార్థులతో పాటు వారి ఉన్నతికి కృషి చేసిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది సమక్షంలో జరిగిన ఈ వేడుక విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని నింపింది.

## జగ్గంపేట నియోజకవర్గం లో బిజెపి బలోపేతమే లక్ష్యంగా ఇన్చార్జిల నియామకం









**గోకవరం,మే14.అక్షర టైమ్స్:-** జగ్గంపేట మండలానికి బిజెపి సీనియర్ నాయకులు మట్ట మంగరాజు, గండేపల్లి మండలానికి సత్తి వెంకటరెడ్డి, కిర్లంపూడి మండలానికి కోనావెంకట సురేష్, గోకవరం మండలానికి కామినేని జయశ్రీ లను ఇన్చార్జులుగా నియమిస్తూ జిల్లా పార్టీ నిర్ణయం తీసుకుందని మట్ట మంగరాజు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు ఆయా మండలాలలో గ్రామస్థాయిలో పార్టీ కమిటీలను నియమించి క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని గ్రామస్థాయిలో పార్టీ బలపడితేనే ఎన్నికలలో మంచి ఫలితాలు వస్తాయని గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని మట్ట మంగరాజు, సత్తి వెంకటరెడ్డి, కోనా వెంకట సురేష్, కామినేని జయశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా గోకవరం మండల బిజెపి అధ్యక్షులుఇనకోటి బాపన్న దొర, బిజెపి సీనియర్ నాయకులు బత్తుల వెంకన్న బాబు, ముక్క శ్రీను, కాకి మణికంఠ, అడపా దొరబాబు, ముప్పిడి నాగేశ్వరరావు, తామర్ల రాంబాబు, మామిడి అయ్యప్ప,ఉంగరాల ఆది విష్ణు, తదితరులు మాట్లాడుతూ ప్రియతమ నాయకులు మట్ట మంగరాజు నాయకత్వంలో జగ్గంపేట నియోజకవర్గం లో గోకవరం మండలంలో బిజెపి బలోపేతానికి సైనికుల్లాగా పని చేస్తామని తెలిపారు

## ఈ నెల 17వ తేదీ వరకే మాత్రమే ఆ నాలుగురు ఇంచార్జిలుగా కొనసాగుతారు



**గోకవరం,మే14.అక్షర టైమ్స్:-** గోకవరం మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులను జగ్గంపేట నియోజకవర్గంలోని పలు మండలాలకు ఇంచార్జిలుగా నియమిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు వారు నాలుగురు కూడా ఈ నెల 17 తేదీ వరకు మాత్రమే ఇంచార్జిలుగా ఉంటారని, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోకవరం మండలానికి చెందిన బీజేపీ నాయకులు మట్టా మంగరాజు, జగ్గంపేట ఇంచార్జిగా, సత్తి వెంకటరెడ్డి గండేపల్లి ఇంచార్జిగా, కొన వెంకట సురేష్ కిర్లంపూడి ఇంచార్జిగా,కామినేని జయశ్రీ గోకవరం ఇంచార్జిగా నియమించినట్లు వచ్చిన సమాచారంతో జగ్గంపేట, రాజానగరం, రంపచోడవరం మూడు నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తనకు ఫోన్ చేసి ఆవేదన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. దీనిపై పార్టీ అధిష్టానం పెద్దలతో మాట్లాడగా వారు తనకు ఇచ్చిన సమాచారం మేరకు వారు ఆయా మండలాల ఇంచార్జిలుగా ఈ నెల 17 వరకు మాత్రమే కొనసాగుతారని తెలుపారు. ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు.

## కాకినాడ కలెక్టరేట్లో "ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్"



**కాకినాడ,మే14.అక్షర టైమ్స్:**-ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి కాకినాడ కలెక్టరేట్లో 'ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటరు' ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు.ధాన్యం కొనుగోలు, వైద్య సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాలు, భూ ఆక్రమణలు, వేధింపుల వంటి ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ -1800 425 3077 అందుబాటులోకి తెచ్చామన్నారు.ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## నేరాల నియంత్రణలో ప్రజల పాత్ర కీలకం

### - నేరాలు,సామాజిక మాధ్యమాల వినియోగంపై అప్రమత్తత అవసరం

### నాచారం సి ఐ ధనుంజయ్ గౌడ్





**నాచారం, మే14.అక్షర టైమ్స్:** -నాచారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మల్లాపూర్ గోకుల్ నగర్ కాలనీలో నేర నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాచారం సీఐ ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ, సమాజంలో నేరాలను అరికట్టడంలో పోలీసులతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత అవసరమని అన్నారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరా ఏర్పాటు చేయడం ద్వారా అనుమానాస్పద కదలికలను గుర్తించి నేరాలను ముందుగానే నివారించవచ్చని తెలిపారు.ప్రస్తుతం మాయచేసే నేరాలు అధికమవుతున్న నేపథ్యంలో అపరిచితుల నుంచి వచ్చే సందేశాలు, పిలుపులు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన సమాచారంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత వివరాలు, ఆభరణాలతో కూడిన చిత్రాలు, ప్రయాణ వివరాలు వంటి సమాచారం బహిర్గతం చేయవద్దని మహిళలకు ప్రత్యేకంగా సూచించారు.ఇళ్లను అద్దెకు ఇచ్చే యజమానులు అద్దెదారుల పూర్తి వివరాలు, ధ్రువీకరణ పత్రాలు సేకరించి పోలీసులకు తెలియజేయాలని చెప్పారు. కుటుంబ సభ్యులతో కలిసి బయట ప్రాంతాలకు వెళ్లే ముందు స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే భద్రతా పరమైన చర్యలు తీసుకోవడం సులభమవుతుందని వివరించారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గంజాయి, మత్తు పదార్థాల వినియోగం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాజ భద్రత కోసం ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటయ్య, గోకుల్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు టి. మల్కయ్య, కృష్ణారెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గంలో రూ. 27 కోట్ల అభివృద్ధి పనులు - కమీషనర్‌తో భేటీ



**ఉప్పల్,మే14.అక్షర టైమ్స్:-** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్, బీరప్ప గడ్డ, రామాంతపూర్, హబ్సిగూడ, చిలకనగర్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లలో రూ. 27 కోట్లతో గ్రేవ్ యార్డ్ పనులు, స్ట్రోమ్ వాటర్ డ్రైన్లు మరియు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు.ఈ పనులకు నిధులు మంజూరు చేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మల్కాజ్‌గిరి కార్పొరేషన్ కమీషనర్ వినయ్ కృష్ణ రెడ్డి ని కలిశారు.ముఖ్యమంత్రి , మంత్రి శ్రీధర్ బాబు చొరవతో నియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పించి ప్రజల చిరకాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కృషి చేయాలని, వర్షాకాలం లోపు డ్రైనేజీ, రోడ్ల సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రఫీక్, ఉపేందర్ రెడ్డి, కంది శ్రవణ్ రెడ్డి, ఆకారపు అరుణ్ పటేల్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఆగం రెడ్డి, రాజేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.






## మహిళల రక్షణకు పోలీసుల భరోసా

### - చర్లపల్లిలో అవగాహన కార్యక్రమం

**చర్లపల్లి,మే14.అక్షర టైమ్స్:**-మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి మహిళ ధైర్యంగా జీవించే వాతావరణం కల్పించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని చర్లపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏ. సుధాకర్ తెలిపారు. గురువారం చర్లపల్లిలోని ఓ పరిశ్రమలో ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో కలిసి మహిళా భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు ఎదుర్కొనే వేధింపులు, అసభ్య ప్రవర్తన, దుర్భాషలు వంటి ఘటనలను ఏమాత్రం సంకోచం లేకుండా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100, 112తో పాటు మహిళల సహాయ కేంద్రం 181కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం పొందవచ్చని వివరించారు. ప్రతి మహిళ తన మొబైల్‌లో అత్యవసర సహాయ సంఖ్యలను తప్పనిసరిగా భద్రపరుచుకోవాలని సూచించారు.అలాగే పనిస్థలాలు, ప్రయాణాలు, ప్రజా ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. అపరిచితుల కాల్స్, సందేశాలు, మొబైల్ ద్వారా జరిగే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల వినియోగంలో వ్యక్తిగత వివరాలను ఇతరులతో పంచుకోరాదని, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మహిళల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందిస్తామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది మహిళా ఉద్యోగులు పాల్గొని పోలీసుల సూచనలను ఆసక్తిగా విన్నారు.

# అట్టడుగు వర్గాల ఆశలకు కొత్త దిశగా వి.హనుమంతరావు



**కీసర, మే14.అక్షర టైమ్స్:** -వెనుకబడిన తరగతుల సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరింత ప్రాధాన్యం కల్పించనున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమం, అభివృద్ధి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునిగా వి. హనుమంతరావు బాధ్యతలు స్వీకరించడంతో సామాజిక వర్గాల్లో ఆనందం వ్యక్తమైంది.ఈ సందర్భంగా కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నాయకుడికి ఈ బాధ్యతలు రావడం సముచితమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని వెనుకబడిన వర్గాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో వి. హనుమంతరావు ఎప్పుడూ ముందుండేవారని గుర్తుచేశారు.విద్య, ఉపాధి, సామాజిక భద్రత, సంక్షేమ పథకాల అమలులో వెనుకబడిన వర్గాలకు మరింత ప్రయోజనం చేకూరేలా ఆయన మార్గదర్శకత్వం ఉపయోగపడుతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు ఇతర బలహీన వర్గాల సమస్యల పరిష్కారంలో ఆయన సేవలు కీలకంగా మారనున్నాయని పలువురు సామాజిక నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

## – కుటుంబంలో విషాద ఛాయలు



**కుషాయిగూడ,మే15.అక్షర టైమ్స్:** -కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యుత్ షాక్‌తో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని కలిగించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఏఎస్ రావునగర్‌కు చెందిన కృష్ణ అనే వ్యక్తి బుధవారం రాత్రి ఇంటి బాల్కనీలో ఏర్పాటు చేసిన కూలర్లలో నీరు పోస్తున్న సమయంలో ప్రమాదవశాత్తూ విద్యుత్ ప్రవాహానికి గురయ్యాడు. యంత్రానికి విద్యుత్ లీక్ కావడంతో చేతి తగిలిన వెంటనే కృష్ణ తీవ్ర షాక్‌కు గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు.ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేసి అపస్మారక స్థితిలో ఉన్న కృష్ణను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ముందుగా స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. అనంతరం మరోసారి నిర్ధారణ కోసం గాంధీ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు కూడా మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతుడి కుమారుడు మనీత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కుషాయిగూడ పోలీసులు వెల్లడించారు. ఇంటి వినియోగ విద్యుత్ పరికరాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# అంగన్వాడీ, ఆశా సిబ్బందిపై పనుల మోత





**కాప్రా,మే14.అక్షర టైమ్స్:** -జనగణనతో పాటు అదనపు బాధ్యతలతో తీవ్ర ఇబ్బందులు మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలో అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలపై ప్రభుత్వం అదనపు విధుల భారం మోపుతోందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జె.చంద్రశేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణ విధులతో పాటు జనగణన, సర్వేలు, ఇంటింటికీ పంపిణీ కార్యక్రమాలు ఒకేసారి అప్పగించడం వల్ల క్షేత్రస్థాయిలో సిబ్బంది తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.అంగన్వాడీ టీచర్లకు ఒకవైపు విద్యార్థులకు అవసరమైన సామగ్రి పంపిణీ బాధ్యతలు అప్పగిస్తూనే, మరోవైపు జనాభా లెక్కల సేకరణ విధులు కూడా అప్పగించడం ఆచరణలో సాధ్యం కాదన్నారు. పని ప్రాంతాలు దూరంగా ఉండటం, ప్రయాణ సమయం ఎక్కువ కావడం వల్ల సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్షేత్రస్థాయిలో జనగణన నిర్వహించాలనే ఆదేశాలు ఉండగా, అదే సమయంలో ఇంటింటికీ తిరిగి పంపిణీ కార్యక్రమాలు చేపట్టడం కష్టసాధ్యమని అన్నారు. వేలాది జనాభా ఉన్న ప్రాంతాల్లో కొద్దిమంది సిబ్బందితో భారీ కార్యక్రమాలు నిర్వహించడం అసాధ్యమని పేర్కొన్నారు.ఆశా కార్యకర్తలకు కూడా సాధారణ విధులతో పాటు అదనపు సర్వే బాధ్యతలు అప్పగించడం, దూర ప్రాంతాల్లో విధులు వేయడం, సాంకేతిక పరికరాలు తప్పనిసరి చేయడం వల్ల ఇబ్బందులు మరింత పెరిగాయని చెప్పారు. వయోభారం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారినీ సర్వేలకు పంపించడం అన్యాయమని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీ, ఆశా సిబ్బందిపై అదనపు పనిభారం తగ్గించే చర్యలు చేపట్టాలని, విధుల్లో సమన్వయం పాటించాలని జె.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.

# అత్యాచార ఘటనపై మండిపడ్డ సిపిఎం నేతలు



**కీసర,మే15.అక్షర టైమ్స్:** -మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండల పరిధిలోని జన్నారం కాలనీ రాంపల్లి దాయరా ప్రాంతంలో బాలికపై జరిగిన అత్యాచార ఘటనలో నిందితుడు బండి భగీరథను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ కార్యకర్తలు కళ్లకు గంతలు కట్టుకొని ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం కీసర మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు పంపాలని డిమాండ్ చేశారు. అధికార ప్రభావంతో కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. బాధిత కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. మహిళల రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉండాల్సిన సమయంలో రాజకీయ అండదండలతో నిందితులకు మద్దతు లభిస్తోందని మండిపడ్డారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్‌ను పదవి నుంచి తొలగించాలని కూడా డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో కార్మిక, మహిళా, యువజన సంఘాల నాయకులు సిరివెర్ సుదర్శన్, కల్వల శ్రీనివాస్, ఈ లింగయ్య, సత్తయ్య, చందూలాల్, అంజయ్య, కనకయ్యతో పాటు మహిళా నాయకులు నీరుకొండ మాధవి, ఇగురపు తార, పుష్పలత, సుశీల, మంజులాభాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశమే హద్దుగా విద్యార్థులు ఎదగాలి



**కావలి,మే14.అక్షర టైమ్స్:** - కావలి పట్టణములోని శ్రీసాయి డిగ్రీ కళాశాలనందు యు.టి.ఎఫ్. కావలి రూరల్ మండలం ఆధ్వర్యంలో అధ్యక్షులు షేక్ ముజిబ్ అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థుల అభినందన సభ గురువారం జరిగింది. కావలి రూరల్ మండలంలోని సర్వాయపాలెం జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ లో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులైన చిలకా శరణ్య, ద్వితీయ శ్రేణిలో ప్రతిభ కనబరచిన కోనంకి హర్షవర్ధన్ లను అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ హైస్కూల్లో అత్యధిక ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులను సన్మానించడం శుభ పరిణామమని, ఉపాధ్యాయుల శ్రమ, విద్యార్థుల కృషి మరియు తల్లిదండ్రుల త్యాగాల వల్లనే ఈ అద్భుత ఫలితాలని, ఆకాశమే హద్దుగా విద్యార్థులు ఎదగాలని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహిస్తున్నందుకు ఆంధ్రప్రదేశ్ ఐకోపాధ్యాయ ఫెడరేషన్ (యు.టి.ఎఫ్) కావలి రూరల్ మండల శాఖను అభినందించారు. ఇటువంటి ప్రోత్సాహక కార్యక్రమాలను భవిష్యత్తులో మరిన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండలం యు.టి.ఎఫ్ అధ్యక్షులు షేక్ ముజిబ్, ప్రధానకార్యదర్శి జి వేణు, ముఖ్యఅతిధిగా విచ్చేసిన యు.టి.ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జి చలపతిశర్మ, జిల్లా కార్యదర్శి ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, కార్యక్రమ దాతలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో మాలేపాటి సుబ్బానాయుడు జయంతి కార్యక్రమం

## – పాల్గొన్న ఎమ్మెల్సీ బీద రవిచంద్ర

## – ప్రజా సేవలో వైద్య శిబిరం, అన్నదానం







**కావలి/దగదర్తి,మే14.అక్షర టైమ్స్:** -కావలి టిడిపి మాజీ నియోజకవర్గం ఇంచార్జీ, దివంగత రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు 61వ జయంతి కార్యక్రమం నియోజకవర్గం లోని దగదర్తి వెలుపోడు రోడ్డు సెంటర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ ప్రాంగణంలో వైభవంగా సేవా దృక్పథంతో నిర్వహించడం జరిగింది. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, జిల్లా టిడిపి అధ్యక్షులు బీద రవిచంద్ర హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాలేపాటి కుటుంబ సభ్యులతో తనకున్న సత్సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మాలేపాటి రవీంద్ర నాయుడు ఆదేశానుసారం కంచర్ల సునీల్, మాలేపాటి సుధాకర్ నాయుడు, మాలేపాటి నరేష్, మాలేపాటి లోకేష్ ఆధ్వర్యంలో నెల్లూరు ఫియోనిక్స్ హాస్పిటల్ వారి నేతృత్వంలో ఏర్పాటు చేసినటువంటి మెడికల్ క్యాంపులో వందలాది సంఖ్యలో ప్రజలు పాల్గొనగా వారికి ఉచిత వైద్య సేవలు అందించి, అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. సందర్భంగా మాలేపాటి లోకేష్, నరేష్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం ఆనందంగా జరుపుకునేవాళ్ళం అని, కానీ నేడు వారి జయంతి కార్యక్రమం జరుపుకోవడం వారు లేని లోటుతో చాలా బాధగా ఉందని తెలియజేశారు. సుబ్బానాయుడు మాకు దైవంతో సమానమని, ప్రస్తుతం నాతో మా నాన్న లేకపోయినా.. నన్ను నడిపిస్తున్న మా పెదనాన్న మాలేపాటి రవీంద్ర నాయుడు నాకు ఎప్పటికీ ఆదర్శమే అంటూ గద్గద హృదయం తో తెలియజేశారు. ప్రతి విషయంలో నాకు సహాయ సహకారాలు అందిస్తున్న మన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతమ్మ దంపతులు, మన ప్రియతమ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర కి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మా నాన్నలాగ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం నేను అహర్నిశలు కృషి చేస్తానని, ముఖ్యంగా నాకు అండదండలుగా నిలబడుతున్న దగదర్తి మండల ప్రజల కోసం అహర్నిశలు కష్టపడతానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఇలాంటి సేవ కార్యక్రమాలు దగదర్తి ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంచేలా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సందర్భంగా మాలేపాటి అభిమానులు పెద్దలు బొట్లగుంట శ్రీహరి నాయుడు, మన్నవ రవిచంద్ర, తదితరులు మాట్లాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు మరియు మాలేపాటి వంశ అభిమానులు జోహార్ మాలేపాటి సుబ్బానాయుడు, అమర్ రహే మాలేపాటి సుబ్బానాయుడు అంటూ నినాదాలు చేస్తూ ఆ ప్రాంతం మారుమ్రోగే విధంగా కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# సీఎం కావలి పర్యటనకు ఏర్పాట్లు ముమ్మరం

## – అన్ని శాఖల అధికారులు సమర్థవంతంగా పనిచేయాలి

## – జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

## – ముఖ్యమంత్రి రాక మత్స్యకారులకు పండుగ రోజు

## – ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి





**నెల్లూరు/కావలి,మే14.అక్షర టైమ్స్:** -రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పర్యటనకు ఎక్కడా లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. గురువారం కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామంలో పర్యటించారు. ఈనెల 19న సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19న కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో నిర్వహించే "మత్స్యకారుల సేవ" కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి పాల్గొంటారని, ఇక్కడ నుంచి మత్స్యకారుల బ్యాంకు ఖాతాలకు ఆర్థిక సహాయం నగదును జమ చేస్తారని తెలియజేశారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. తుమ్మలపెంట వద్ద హెలిప్యాడ్, బహిరంగ సభ, పార్కింగ్, సీఎం కాన్వాయ్ రాకపోకలు, బందోబస్తు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు, మంచినీటి సౌకర్యం, మొదలైన ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. సీఎం బహిరంగ సభ ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ:దతాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తొలిసారిగా ముఖ్యమంత్రి కావలి నియోజకవర్గానికి విచ్చేస్తున్నారని, ఇది తమ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సముద్రంలో సాహసోపేతంగా ప్రాణాలను పణంగా పెట్టి మత్స్యకారులు మత్స్య సంపద సేకరించి జీవనం గడుపుతారని, అటువంటి మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించేందుకే స్వయంగా ముఖ్యమంత్రి తుమ్మలపెంట గ్రామానికి విచ్చేసి మత్స్యకార సేవ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రాక కోసం ఈ ప్రాంత మత్స్యకారులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని, సీఎం రాక వాళ్లకు ఒక పండుగ రోజుగా భావిస్తూ సీఎం పర్యటన ఏర్పాట్లలో వారు కూడా భాగస్వాములు అవుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం అందరూ సీఎం పర్యటనను విజయవంతం చేసి జిల్లా కలెక్టర్ కు, తనకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, మత్స్యకారులను ప్రేమతో సీఎం సభకు ఆహ్వానించి, అంతే ప్రేమతో వారిని తిరిగి పంపే వరకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ఏఎస్పీ సౌజన్య, ఫిషరీస్ జెడి డాక్టర్ శాంతి, కావలి, ఆత్మకూరు ఆర్డీవోలు ఎలీషా, పావని, జడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి, డిపిఓ వసుమతి, విద్యుత్ శాఖ ఎస్ఈ రాఘవేంద్రన్, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్, పోలీసు, రెవెన్యూ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వినయాల వెనుక "వాయిదాల ఆట"!

## – ఆర్టీఐ చట్టానికి 'దుమ్ము' పట్టిస్తున్న దుమ్ముగూడెం రెవెన్యూ అధికారులు!


## – కమిషనర్ ముందు వినయాలు..

## – సమాచారం ఇవ్వడానికి వాయిదాలు

## – కమిషనర్ ఆదేశాలకే దిక్కులేదు.. సామాన్యుడికి సమాచారం ఎక్కడ

## – రెండేళ్లుగా తిరుగుతున్నా అందని ప్రభుత్వ భూముల వివరాలు.. ఏజెన్సీ భూకుంభకోణమే కారణమా?






**భద్రాద్రి కొత్తగూడెం,మే14.అక్షర టైమ్స్:** -చట్టాలు సామాన్యుడికి రక్షణగా ఉండాలి.. కానీ దుమ్ముగూడెం మండల తహసీల్దార్ కార్యాలయంలో చట్టాలు అధికారుల ఇష్టారాజ్యానికి బలైపోతున్నాయి. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకుంటే రెండేళ్లు గడిచినా సమాచారం ఇవ్వకుండా బాధితుడిని ముప్పుతిప్పలు పెడుతున్న వైనం జిల్లా రెవెన్యూ యంత్రాంగం వైఫల్యానికి అద్దం పడుతోంది. స్వయంగా రాష్ట్ర సమాచార కమిషనర్ ఆదేశించినా సదరు అధికారులు బేఖాతరు చేయడం ఇక్కడ పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో చాటి చెబుతోంది. దుమ్ముగూడెం మండలంలోని ప్రభుత్వ భూముల వివరాల కోసం 2023లో గంగాధర కిశోర్ కుమార్ అనే ఆర్టీఐ కార్యకర్త దరఖాస్తు చేసుకున్నారు. అప్పట్లో ఇంచార్జ్ తహసీల్దార్‌గా ఉన్న మణిధర్ దుమ్ముగూడెం మండలంలోని పలు రెవెన్యూ గ్రామాల ప్రభుత్వ భూముల సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేశారు. బాధితుడు భద్రాచలం సబ్ కలెక్టరుకు మొదటి అప్పీలు చేసినా ఫలితం లేకపోయింది. చివరికి విధిలేక 2024లో రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించారు.

**కమిషనర్ ముందు వంగి వంగి దండాలు... విచారణ తరువాత కుంటి సాకులు**

2025 నవంబర్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడీఓసీలో జరిగిన విచారణలో రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి ముందు విచిత్రమైన పరిస్థితి నెలకొంది. ప్రస్తుత తహసీల్దార్ ఎం.అశోక్ తరఫున నాయబ్ తహసీల్దార్ భరణి బాబు హాజరయ్యారు. కమిషనర్ జరిమానా విధిస్తారనే భయంతో, విచారణకు ముందే దరఖాస్తుదారుడి కాళ్లు పట్టుకున్నంత పనిచేశారు. "రెండు రోజుల్లో సమాచారం ఇస్తాం.. కమిషనర్‌కు ఫిర్యాదు చేయొద్దు" అని బ్రతిమిలాడి, దరఖాస్తుదారుడిని ఒప్పించారు. దీనితో కమిషనర్ కూడా మానవీయ కోణంలో ఆలోచించి, రెండు వారాల గడువు ఇచ్చారు. కానీ, తీరా కమిషన్ గడువు ముగిసినా నేటికీ సమాచారం అందలేదు. గత ఏడాది నవంబర్ నుండి ఈ సంవత్సరం మే నెల వచ్చినా ఇంకా సమాచారం ఇవ్వడానికి కుంటి సాకులు వెదుకుతున్నారు దుమ్ముగూడెం రెవెన్యూ అధికారులు. పదిహేను రోజులో సమాచారం ఇవ్వాలని కమిషనర్ ఆదేశిస్తే ఆరు నెలలు గడుస్తున్నా ప్రభుత్వ భూముల సమాచారం ఇవ్వని అధికారుల మొండి వైఖరి ఆశ్చర్యపరుస్తోంది. అంతే కాకుండా గత రెండేళ్ల కాలంలో పని చేసిన తహసీల్దార్లు మంజూరు చేసిన పట్టదారు పాసు పుస్తకాల వివరాల కోసం సమాచార కమీషనర్ ఆదేశాల తర్వాత ఈ ఏడాది ప్రథమాంకంలో పెట్టిన మరొక సమాచార దరఖాస్తుకు కూడా సదరు రెవెన్యూ అధికారులు సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం.

**ఒకరిపై ఒకరు నెపం.. ఏమిటి ఆ 'భూ' రహస్యం?**

ప్రస్తుతం దుమ్ముగూడెం మండల రెవెన్యూ కార్యాలతానికి సమాచారం కోసం వెళితే తహసీల్దార్ ఎం.అశోక్, నాయబ్ తహసీల్దార్ భరణి బాబు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ బాధితుడిని కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు. దరఖాస్తు సమయం నాటి పీఐఓ మణిధర్ ఇప్పటికీ తెర వెనుక ఉండి సమాచారం రాకుండా అడ్డుకుంటున్నారనే బలమైన అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. దుమ్ముగూడెం ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ భూములను అక్రమంగా గిరిజనేతరులకు కట్టబెట్టారని, ఆ వివరాలు బయటపడితే తమ ఉద్యోగాలకు ఎసరు వస్తుందనే భయంతోనే అధికారులు ఈ స్థాయిలో సమాచారాన్ని తొక్కిపెడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కలెక్టర్ రెవెన్యూ ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి రాష్ట్ర సమాచార కమిషనర్ ఆదేశాలనే గాలికొదిలేసిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీ భూములపై ఉన్న ఆరోపణల నిజానిజాలను బయటపెట్టి, దరఖాస్తుదారుడికి వెంటనే సమాచారం అందజేయలేదంటే చట్టాలపై ప్రజలకు నమ్మకం పోయే ప్రమాదం ఉంది.

# బంగారు షాపుల యజమానులతో పోలీసుల సమావేశం




**దర్శి,మే14.అక్షర టైమ్స్:-** దర్శి పట్టణంలో వేసవికాలంలో దొంగతనాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పోలీసు శాఖ అప్రమత్తమైంది. ఈ మేరకు వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు దర్శి పట్టణంలోని బంగారు షాపుల యజమానులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దర్శి సీఐ వై. రామారావు, ఎస్ఐ ఎం. మురళి పాల్గొని బంగారు వ్యాపారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రతి బంగారు షాపులో నాణ్యమైన సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, వ్యాపారులు అందరూ కలిసి అవసరమైన ప్రాంతాల్లో నైట్ వాచ్‌మన్‌ను నియమించుకోవాలని సూచించారు. అదేవిధంగా షాపులకు సెన్సార్ ఆధారిత అలారం సిస్టమ్‌లు, డబుల్ షట్టర్లు ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దొంగతనాల నివారణలో పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు కూడా పలు సూచనలు చేశారు. విలువైన బంగారు ఆభరణాలు, ఖరీదైన వస్తువులను ఇళ్లలో ఉంచకుండా బ్యాంకుల లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. అలాగే ఇళ్ల వద్ద కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.



www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లా


# ప్రతి ఐటిఐ కాలేజీని కొన్ని కంపెనీలకు అనుసంధానం చేయాలి

## కలెక్టర్ పి. రాజాబాబు





**ఒంగోలు,మే 14.అక్షర టైమ్స్:-** జిల్లాలో వస్తున్న పరిశ్రమలను, గృహ నిర్మాణాలను దృష్టిలో పెట్టుకుని వాటికి తగినట్లుగా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఉపాధి కల్పన, నైపుణ్య అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై గురువారం ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్కిల్ సెన్సస్ పురోగతిపై ఈ సందర్భంగా ఆరా తీశారు. డొమెస్టిక్, ఇండస్ట్రియల్, సర్వీస్ సెక్టార్లలో డిమాండుకు తగినట్లుగా యువతకు నైపుణ్య అభివృద్ధి కల్పించాలని చెప్పారు. ఈ శిక్షణ ఇచ్చేందుకు ప్రముఖ కంపెనీల నుంచి నిపుణులను రప్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత వివరాలను వారం రోజుల్లోగా సేకరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటుగా జిల్లాలోని ప్రతి ఐటిఐ కాలేజీని కొన్ని కంపెనీలకు అనుసంధానం చేయాలని ఆయన చెప్పారు. తద్వారా రెగ్యులర్ శిక్షణా కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు ఆయా కంపెనీలకు అవసరమైన సేవలపైనా అవగాహన వస్తుందన్నారు. జిల్లాలో వచ్చే ఐదేళ్లలో కొన్ని లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో పరిశ్రమలు వస్తున్నాయని, అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని జిల్లాలోని యువతకు నైపుణ్యం పెంచేలా శిక్షణ కార్యక్రమాలు ఉండాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఉపాధి కల్పన అధికారి రాజ్యలక్ష్మి, నైపుణ్య అభివృద్ధి అధికారి రవితేజ, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, ఎల్.డి.ఎం. రమేష్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మదన్, స్టెప్ సీఈవో శ్రీమన్నారాయణ, రూడ్ సెట్, నెడ్క్యాప్ అధికారులు, ఐటిఐ కాలేజీల ప్రిన్సిపాళ్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రవాణా కమిషనర్ ఆర్. సుశీల ఆధ్వర్యంలో 5 బ్లాక్ స్పాట్స్ మీద జాయింట్ ఇన్స్పెక్షన్



**ఒంగోలు,మే 14.అక్షర టైమ్స్:-** కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ప్రకాశం జిల్లా వారి ఉత్తర్వులు మేరకు ఉప రవాణా కమిషనర్ ఆర్ సుశీల, వారి ఆధ్వర్యంలో గురువారం 5 బ్లాక్ స్పాట్స్ మీద జాయింట్ ఇన్ఫెక్షన్ చేయడం జరిగినది. జిల్లా మొత్తం మీద 23 బ్లాక్ స్పాట్స్ ఐడెంటిఫై చేయడం జరిగింది అందులో 13 బ్లాక్ స్పాట్స్ ఫిబ్రవరి నెలలో జాయింట్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. మిగిలిన 10 బ్లాక్ స్పాట్స్ కి గాను ఐదు బ్లాక్ స్పాట్స్ గురువారం జాయింట్ ఇన్స్పెక్షన్ చేయబడింది.

**జాయింట్ ఇన్స్పెక్షన్ చేసిన ప్రదేశములు:**

1. అలవలపాడు క్రాస్ రోడ్,,2. వెంకటాపురం క్రాస్ రోడ్,,3. తిమ్మన్నపాలెం విలేజ్ జంక్షన్,4. యాదవ హోటల్, పైలాన్ సెంటర్ దగ్గర, మెదరమెట్ల.

5. ద్వారకా నగర్ జంక్షన్, అద్దంకి.ఈ జాయింట్ ఇన్స్పెక్షన్ లో డిఎస్పి , దర్శి సిఐ , ఎస్పీ , అద్దంకి సిఐ , ప్రాజెక్ట్ డైరెక్టర్ నేషనల్ హైవేస్ -16 అనిల్ కుమార్ మరియు వారి టీం, మరియు స్టేట్ హైవేస్ 2 (36) (నార్కెట్పల్లి- అద్దంకి-మేదరమెట్ల) (ఎం ఏ ఎం) వారు పాల్గొని రహదారి ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి వాటిపై తీసుకోవలసిన చర్యలను చర్చించడం జరిగినది.

# బాల కార్మికులు లేకుండా చూడాలి



**కురిచేడు,మే 14.అక్షర టైమ్స్-**కిషోరి వికాసం వేసవి సెలవుల శిక్షణా కార్యక్రమంలో భాగముగా గురువారం కురిచేడు మండలములో ఎంపీడీవో కార్యాలయము నందు కిషోరి వికాసం శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ హాజరైనారు. ఈ కార్యక్రమంలో స్వీయ అవగాహన గురించి, గ్రామస్థాయి కమిటీల గురించి, బాలల హక్కుల గురించి, చట్టాల గురించి వివరించారు. గ్రామస్థాయి మీటింగ్ కు గ్రామస్థాయి కమిటీ సభ్యులందరూ హాజరై బాలబాలికలు, తల్లిదండ్రులను భాగస్వామ్యులను చేసి బాల్య వివాహాలు, జరగకుండా, స్కూల్ డ్రా అవుట్ లేకుండా, బాల కార్మికులు లేకుండా చూడాలని, వారికి అవగాహన కలిగించాలని చెప్పటం జరిగినది. రక్తహీనత రక్తంలో ఇనుము లోపం వలన రక్తహీనత వస్తుందని, అలసట తిరగటం లక్షణాలు కనిపిస్తాయి, ఇనుము అధికంగా ఉన్న ఆహారం తీసుకోవాలని, విటమిన్ సి ఇనుము సూచనకు ఉపయోగపడుతుంది, పాలకూర, బెల్లం, మాంసం ఉపయోగకరం, వ్యాయామం శరీరాన్ని బలపరుస్తాయి, సరైన నిద్ర పరిశుభ్రత చాలా ముఖ్యం, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి హెచ్. సత్య ప్రసాద్, వైద్యాధికారి జీవి. శివకుమార్, ఏపీఎం అనపర్తి సైమన్, ఎంఈఓ - 2 టి. సుబ్బారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరెళ్ల వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



**గిద్దలూరు,మే14.అక్షర టైమ్స్:-**గిద్దలూరు పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్ లోని నేరెళ్ల పెద్ద ఓబులేసు రోజమ్మ ల కుమారుని వివాహ వేడుకలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులు ఒబయ్య - సౌమ్య లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమములో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తో పాటు అంబవరం శ్రీనివాస రెడ్డి , చిన్న శ్రీనివాస్ రెడ్డి , లొక్కు రమేష్ , మండ్ల శ్రీనివాసులు పట్టణ కౌన్సిలర్ లు, వార్డు నాయకులు, టీడీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డి కి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన చుండూరి రవిబాబు దంపతులు





**ఒంగోలు,మే 14.అక్షర టైమ్స్:-** తాడేపల్లి లో ఉన్న వైఎస్ ఆర్ సి పి కేంద్రకార్యాలయం లో గురువారం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నివాసం లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ఒంగోలు అసెంబ్లీ ఇంచార్జ్ చుండూరి రవిబాబు దంపతులు మర్యాద పూర్వకంగా కలిసి తన ద్వితీయ పుత్రుడి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసినారు. తదనంతరం ఒంగోలు నియోజక వర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా ఏకాంతం గా దాదాపు 40 నిమిషాలు వన్ టు వన్ చర్చించడం జరిగింది.

# పొగాకు వేలం కేంద్రాన్ని పరిశీలించిన డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి






**దర్శి,మే 14.అక్షర టైమ్స్:-** మార్కాపురం జిల్లా, పొదిలి పోగాకు వేలం కేంద్రం లో పోగాకు వేలాన్ని దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ప్రకాశం జిల్లా వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పరిశీలించి పండించిన పంటకు గిట్టుబాటు ధర విషయం పై అధికారులతో మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం ఇంచార్జ్ అన్నా రాంబాబు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నాటికి గృహ నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ విజయ సునీత



**మార్కాపురం,మే14.అక్షర టైమ్స్:-** జిల్లాలో ఆగస్టు 15 నాటికి గృహ నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆ శాఖ అధికారులు ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో గురువారం గృహ నిర్మాణల ప్రగతి పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహ నిర్మాణ కోసం కేటాయించిన లేఔట్లలో నీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. గతంలో బేస్మెంట్ లెవెల్ లో వదిలేసిన గృహాలను గుర్తించి వాటిని రద్దు చేస్తామన్నారు. నూతన గృహాలు నిర్మించుకునే వారికి డీఆర్ డీఏ , మెప్మా ల ద్వారా లోన్స్ ఇప్పిస్తామన్నారు. జిల్లాకు కేటాయించిన మొత్తం 3381 ఇళ్లను ఇచ్చిన గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ ఎంవి. మోహన్ రావు, ఈఈ పవన్ కుమార్, డిఈలు కోటిరెడ్డి, సురేష్ బాబు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# వేములపాటి వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



**గిద్దలూరు,మే14.అక్షర టైమ్స్** :గిద్దలూరు పట్టణంలోని కొంగలవీడు రోడ్డు లోని శ్రీ వేములపాటి చెన్నయ్య శేషమ్మ ల కుమారుని వివాహ వేడుకలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని వధూవరులు చెన్నకేశవ - లక్ష్మి అఖిల లను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే తో పాటు గిద్దలూరు మండల, పట్టణ కౌన్సిలర్ లు, వార్డు నాయకులు, టీడీపీ కార్య కర్తలు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# బంగారు దుకాణ యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలి

## అర్బన్ సిఐ కె. సురేష్



**గిద్దలూరు,మే14,అక్షర టైమ్స్:-** పట్టణంలోని గిద్దలూరు లో బంగారు దుకాణ యజమానులకు బుధవారం గిద్దలూరు అర్బన్ సీఐ కె సురేష్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బంగారు దుకాణ యజమానులతో ఆయన మాట్లాడుతూ ప్రతి బంగారు దుకాణ యజమాని దుకాణంలో సీసీ కెమెరాలు తప్పక ఏర్పాటు చేసుకోవాలని, అలాగే దుకాణానికి అనుమానాస్పద, కొత్త వ్యక్తులపై నిఘా ఉంచాలని, అలాగే దుకాణ పర్యవేక్షణకై సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవాలని, దుకాణాలలో బర్గ్ లర్ అలారం ఏర్పాటు చేసుకోవాలని, రాత్రి వేళల్లో దుకాణం బయట తగిన కాంతి ఉండేలా లైట్లు ఏర్పాటు చేసుకోవాలని, అలాగే దుకాణంలో కొత్తగా చేరిన సిబ్బంది వివరాలు సేకరించి ఉంచుకోవాలని, ఇంకా పలు జాగ్రతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు లోని బంగారు దుకాణ యజమానులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు వలన అనర్థాలు





**తాళ్లూరు,మే 14.అక్షర టైమ్స్:-**కిషోరి వికాసం వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా నా అవసరాలు మరియు మన సవాళు మరియు లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం మరియు హెచ్ఐవి/ఎయిడ్స్ గురించి తాళ్లూరు మండలంలో గురువారం మండల కమిటీ సభ్యులు అందరూ హాజరై చర్చించడం జరిగినది. బాలికల అవసరాలు, భద్రత, ఆరోగ్యం, చదువు, బాల్య వివాహాలు గురించి గ్రామస్థాయిలో కిషోరి బాలికలకు, తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలి అని ఈ సమావేశంలో చర్చించుకొనడం జరిగినది. బాల్య వివాహాలు వలన వచ్చే అనర్థాల గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పి అజిత, ఎంఈఓ లు, డిటి జి ఫణింద్ర, ఐసిడిఎస్ సూపర్వైజర్ బి సునీత పాల్గొన్నారు.

# టి.జి.వెంకటేష్ వారి జన్మదినం రోజున వివాహం చేసుకున్నావారికి 80 వేల రూపాయలు నగదు మరియు 20 వేల రూపాయల పట్టు వస్త్రాలు పారితోషికం

**గోకవరం,మే14.అక్షర టైమ్స్:-** రాజీలేని పోరాట యోధుడు.. మాజీ రాజ్యసభ సభ్యుడు.. టి.జి.వెంకటేష్ జన్మదినం మే 16 తారీఖు ఆరోజున వివాహం చేసుకున్న ఆ ప్రాంతానికి చెందిన దంపతులకు 80 వేల రూపాయలు నగదు పారితోషికం మరియు 20 వేల రూపాయల విలువైన పట్టు వస్త్రాలు అందచేయడం జరుగుతుంది. ఆరోజు వివిధ ప్రాంతాల నుండి అనేక మంది ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు, కర్నూలుకు వచ్చి టి.జి.వెంకటేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయాలని భావిస్తున్నారు.. అయితే ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున ఇప్పుడు ప్రయాణం చేసి ఇబ్బందులు పడవద్దు ఎండలు తగ్గిన తరువాత వచ్చి నా ఆతిధ్యంతో ఆహ్వానిస్తాం అని టి.జి.వెంకటేష్ మిమ్మల్ని కోరుచున్నారు... మీరు మీ ప్రాంతాలలో మే 16న ఆర్యవైశ్య హక్కుల పరిరక్షణ కోసం ప్రార్ధనలు చేస్తూ దేవాలయాలలో శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు కోరితే అదే తనకు అందించే గొప్ప అభిమానంగా మరియు దీవెనలుగా భావిస్తానని ఆయన తెలియజేసారు. రాజ్యంగాపరంగా కొన్ని కులాలకు, కొన్ని మతాలకు ఉద్యోగాల రిజర్వేషన్, ఉచిత విద్య స్కాలర్షిప్లు, స్పెషల్ ఇన్సెంటివ్స్ కొన్ని కులాలకు కరెంటు రేటుకు సబ్సిడి ఇచ్చి తగ్గించడం, భూములు ఉచితంగా ఇవ్వడం, ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సహాయం ఇలాంటి ఎన్నో ప్రయోజనాలు కల్పించడం ఆయా ప్రయోజనాలు ఆయా వర్గాల ప్రజలు అందుకోవడం అందరికి తెలిసిందే. అయితే మన అర్యవైశ్య కులంను ఫార్వర్డ్ కమ్యూనిటీ (ఓ.సి) కి చెందిన వారిగా గుర్తించడం జరిగింది మన కులంలో కూడా అర్థికంగా వెనుకబడిన వారు ఎందరో ఉన్నారు. ఓ.సి. అయినందు వలన కొన్ని రిజర్వేషన్ కులాలకు ఇస్తునటువంటి ప్రభుత్వ సంక్షేమ పధకాలు మన కులంలోని పేదవారికి అందడం లేదు. ఓసిలలో ఉద్యోగాలు తెచ్చుకోవాలన్న వ్యాపారాలు, కాంట్రాక్ట్ పనులు, చేయాలన్న చాలా కష్టంగా ఉంది. ఓ.సిలలోనే పెద్ద కులాలు అయిన రెడ్డి, చౌదరి, రాజులు, కాపులు వంటి వారికే అవకాశాలు కలుగుతున్నాయి, బ్రాహ్మణులు మేధావులు, విద్యావంతులు కావడంతో కొన్ని అవకాశాలను వారు వడుపుగా అందిపుచ్చుకుంటున్నారు, అన్ని రకాలుగా అర్యవైశ్యులు అన్నింటిలోను నష్ట పోతున్నారు. గత 50 సంవత్సరాలుగా ఇటువంటి కారణాల వల్ల నష్టపోతున్న ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు అర్యవైశ్యుల అభ్యున్నతికి అలుపెరగని పోరాటం చేస్తూ ఆర్యవైశ్యులకు కొండంత అండగా బలమైన భరోసా గా నిలుస్తూ వస్తున్నారు. ఆర్యవైశ్య కుల యశోభూషనులు టి.జి.వెంకటేష్ కొన్ని పోరాటాల ద్వార కొన్ని అభ్యర్ధనల (రిప్రసెంటేషన్స్) ద్వారా కొన్ని హక్కులను సాధించి పెట్టిన ఆర్యవైశ్య కులశేఖరులు టి.జి.వెంకటేష్ 80,90 దశాబ్ద కాలాలలో ఆర్యవైశ్యులను తక్కువ చేస్తు కులం పేరుతో పిలవడం వైశ్యుల భూములు కబ్జాలు చేయడం, వైశ్య వ్యాపారులపై దొంగ కేసులు బరాయించడం వంటివి జరుగుతుండేవి. వీటన్నిటిపై ధ్వజమెత్తి, నిరసించి, నిలబడి,




కలబడి, ఆ దాష్టికాలకు దౌర్జన్యాలకు అక్రమ బనాయింపులకు స్వస్తి పలికే విధంగా తన సహచర మిత్రులతో కలసి పోరాడిన ఆర్యవైశ్య ధీరుడు టి.జి. వెంకటేష్, అలాగే కొంతమంది రచయితలు కుల దూషణకు పాల్పడుతూ పుస్తకాలు వ్రాయడంపై ఉద్యమ కార్యచరణ చేసి ఉద్యమించి, నిరసించి సదరు రచయితతో క్షమాపణులు చెప్పించిన ఉద్యమ యోధుడు టి.జి. వెంకటేష్ అంతే కాదు అర్యవైశ్యులను కించపరుస్తూ ఉన్న చింతామణి నాటకం నిషేదం కొరకు, నెల్లూరు జిల్లాకు అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు పెట్టటానికి ఎంతగానో కృషి చేసిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డి శ్రీ టి.జి. వెంకటేష్ , అలాగే ఆర్యవైశ్యుల కుల దేవత వాసవీమాత దేవాలయాలు, కళ్యాణ మండపాలు, ఆర్యవైశ్యులతోనే ఉండే విధంగా ప్రభుత్వ ఆదిపత్యాన్ని తప్పించి స్వయం ప్రతిపత్తి కల్పించడానికి టి.జి.వెంకటేష్ తన సహచరులతో కలసి చేసిన కృషి అనితర సాధ్యం. నిరంతర స్ఫూర్తిదాయకం, అర్యవైశ్య కళ్యాణ మండపాలకు స్థలాల కేటాయింపు అలాగే పెన్షన్ వచ్చే విధానాలలో ఇబ్బందులు ఎదుర్కోవడం, వ్యాట్ రద్దుపై టి.జి. వెంకటేష్ చేసిన రాజీలేని పోరాటం వాటి ఫలితాలు అందుకున్న ప్రతిఒక్క ఆర్యవైశ్యునికి అనుభవైకవేద్యము. ఆర్యవైశ్యుల అభ్యున్నతికోసం అర్యవైశ్య జాతి సంక్షేమం కోసం ఏర్పడిన ఆర్యవైశ్య కార్పోరేషన్ పెద్దలు టి.జి. వెంకటేష్ వారి పోరాట ఫలితం, ప్రస్తుత మంత్రి వర్యులు టి. జి. భరత్ మరియు సహచరులతో కలిసి అర్యవైశ్య హక్కుల సాధన సమితి ఏర్పాటుచేసి ఈ ఉద్యమం ద్వారా వైశ్య కార్పోరేషన్ సాధించడం, తద్వార మన ఆంధ్రరాష్ట్రంతో పాటు కర్నాటక, తెలంగాణా, మహారాష్ట్రలలో కూడా ఇటువంటి కార్పోరేషన్లు ఏర్పాటు అయి పేద ఆర్యవైశ్యులను ఆదుకోవడం వంటి ఫలితాలు టి.జి. వెంకటేష్ వారి దార్శనికతకు నిదర్శనాలు. గ్రామీణ ప్రాంతాలలో ఫ్యాక్షనిస్టుల భూకబ్జాల భారిన పడిన ఎంతోమందికి సహకారం అందించడం, ఆర్యవైశ్యుల ట్రస్టులకు సంబంధించిన భూములు కబ్జాలు కాకుండా నివారించడం, ముఖ్యంగా తిరుపతిలో ఉన్న సీతమ్మ ట్రస్టుకు భూములను కాపాడేందుకు టి.జి. వెంకటేష్ మరియు ఆయన సహచరులతో కలిసి చేస్తున్న కృషి మాటలలో చెప్పలేనిది. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ, తెలంగాణా ఆర్యవైశ్య మహాసభ, కర్నాటక ఆర్యవైశ్య మహాసభ, మహారాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, అన్నపూర్ణా సత్రం శ్రీశైలం, వాసవీ సత్రం అలంపూర్, ఎన్.ఆర్.ఐ.వి.ఎ. అమెరికా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, పొంగులూరు సీతమ్మ ఆర్యవైశ్య ధర్మ సత్రం, డెవలెప్మెంట్ అసోసియేషన్, వాసవీదాం పెనుగొండ, వాసవీ హాస్పటల్ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ ఆవోపా, వాసవీ గరల్స్ హస్టల్ ముషీరాబాద్ ఇలాచెప్పుకుంటూ పోతే ఎన్నో సంస్థలకు టి.జి. వెంకటేష్ పెద్దదిక్కుగా ఉంటూ దిశానిర్ధేశం చేస్తూ ప్రగతి పధంలో నడిపిస్తున్న ఆర్యవైశ్య సంజనిత, అగణిత, సేవా తత్పరులు టి.జి.వెంకటేష్ , 1999లో ఆర్యవైశ్య సంఖారావం ద్వార ఒక చరిత్ర సృష్టించడంతోపాటు, ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించే విధంగా టి.జి. వెంకటేష్ చేసిన కృషి అనన్య సామాన్యము, రాజ్యసభ సభ్యునిగా పార్లమెంటులో ఉన్న 40కిపైగా ఉన్న ఆర్యవైశ్య ఎం.పిలను ఏకతాటిపైకి తెచ్చి ప్రతి మూడు మాసములకొకసారి సమావేశాలు నిర్వహిస్తూ ఆర్యవైశ్య సమస్యలపై చర్చించి ఒక ఆర్యవైశ్య యోధునిగా కులదీపకునిగా జాతిరత్నంగా అపార వ్యాపార అనుభవధీరునిగా ప్రఖ్యాతి వహించిన పారిశ్రామికవేత్తగా రాయలసీమ ప్రాంత పీడిత తాడిత జన భాందవునిగా నిరంతర ప్రజాసేవకునిగా మహోన్నత ప్రజానాయకునిగా, శాసన సభ్యునిగా, మాన్యమంత్రివర్యునిగా, రాజ్యసభ సభ్యునిగా, అలరారిన మీ భావి జీవితం ఆ వాసవీ మాత సంపూర్ణ కటాక్షవీక్షణలచేత మరింత ప్రజ్వలమై.. జ్వాజ్వలమై.. వెలుగొందాలని నిండునూరేళ్ళు ఆయురారోగ్య భోగ భాగ్యాలతో ముందుకు సాగాలని, రాజీలేని పోరాట యోధునిగా రాజయోగం పట్టి మరిన్ని అద్భుతమైన అవకాశాలు అందలాలు అందిరావాలని మనఃపూర్వకంగా కోరుకుంటూ మీ జన్మదినోత్సవ వేళ అందిస్తున్నాం.. అందుకోండి.. మాన్య మహోదయా.. హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు..

సానకుల గోత్రోద్భవస్య కృత్తికా నక్షత్ర ప్రధమ పాద జాతస్య.. మేషరాశి జాతకస్య టి. జి. వెంకటేష్ నామధేయస్య . ధర్మపత్ని రాజ్యలక్ష్మి సమేతసస్య.. అఖండ ఐశర్య.. ఆయురారోగ్య.. ఉజ్వల రాజయోగ ప్రాప్త్యర్థం.మే 16వ తారీఖున ఆర్యవైశ్యుల హక్కుల పరిరక్షణ రోజుగా పరిగణించి, సాధన కోసం కన్యకాపరమేశ్వరి .అమ్మవారికి పూజలు చేస్తే అవే టి.జి.వెంకటేష్ కి జన్మదిన శుభాకాంక్షలు. ప్రెసిడెంట్ పి కనకరాజు ఆవోప ఏపీ

# డిగ్రీల కంటే స్కిల్స్ ముఖ్యం చేస్తున్న ఏ ఐ యుగం



ప్రస్తుతం ప్రపంచం వేగంగా మారుతోంది. టెక్నాలజీ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. ముఖ్యంగా "కృత్రిమ మేధస్సు" ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్(కృత్రిమ మేధస్సు ) అనే సాంకేతిక విప్లవం మన జీవన విధానాన్ని పూర్తిగా మార్చేస్తోంది. ఒకప్పుడు మనుషులు చేసే పనులను ఇప్పుడు కంప్యూటర్లు, రోబోలు, సాఫ్ట్‌వేర్‌లు చేయగలుగుతున్నాయి. ఈ మార్పులు సమాజానికి కొన్ని అవకాశాలను తెస్తున్నప్పటికీ, మరోవైపు లక్షలాది నిరుద్యోగ యువతలో భయం, అనిశ్చితి, ఆందోళనలను కూడా పెంచుతున్నాయి.

ఒకప్పుడు చదువు పూర్తయితే ఉద్యోగం వస్తుందని యువత నమ్మకం ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. డిగ్రీలు, పీజీలు, పీహెచ్‌డీలు చేసినా ఉద్యోగాలు దొరకడం కష్టమవుతోంది. ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గిపోతుండగా, ప్రైవేట్ రంగంలోనూ అనుభవం, నైపుణ్యాలు, టెక్నికల్ పరిజ్ఞానం లేకపోతే అవకాశాలు దూరమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏ ఐ రావడం వల్ల సాధారణ ఉద్యోగాల భవిష్యత్తుపై మరింత సందేహాలు ఏర్పడుతున్నాయి.

ఇప్పటికే బ్యాంకులు, కాల్ సెంటర్లు, డేటా ఎంట్రీ, కస్టమర్ సపోర్ట్, అకౌంటింగ్ వంటి రంగాల్లో ఏ ఐ ఆధారిత సాఫ్ట్‌వేర్‌లు మనుషుల పనిని భర్తీ చేస్తున్నాయి. కంపెనీలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పని చేయడానికి ఏ ఐ ను ఉపయోగిస్తున్నాయి. ఫలితంగా కొత్త నియామకాలు తగ్గుతున్నాయి. చదువు పూర్తి చేసిన యువత "మన భవిష్యత్తు ఏమవుతుంది?" అనే ప్రశ్నతో ఆందోళన చెందుతున్నారు.



అయితే ఏ ఐ ని కేవలం ప్రమాదంగా మాత్రమే చూడటం సరైంది కాదు. ప్రతి సాంకేతిక మార్పు కొత్త అవకాశాలను కూడా తీసుకువస్తుంది. గతంలో కంప్యూటర్లు వచ్చినప్పుడు కూడా చాలా ఉద్యోగాలు పోతాయని భయపడ్డారు. కానీ తరువాత కొత్త రంగాలు, కొత్త నైపుణ్యాలు, కొత్త ఉద్యోగాలు వచ్చాయి. అలాగే ఇప్పుడు కూడా ఏ ఐ కి అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించుకుంటే యువతకు అవకాశాలు లభిస్తాయి.

ప్రస్తుతం కేవలం డిగ్రీ సరిపోదు. స్కిల్స్ చాలా ముఖ్యమయ్యాయి. కమ్యూనికేషన్, డిజిటల్ పరిజ్ఞానం, డేటా అనాలిసిస్, ఏ ఐ టూల్స్ వినియోగం, క్రియేటివిటీ, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం వంటి నైపుణ్యాలు భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా గ్రామీణ మరియు మధ్యతరగతి యువతకు ఈ మార్పులకు అనుగుణంగా శిక్షణ ఇవ్వడం ప్రభుత్వాల బాధ్యతగా మారింది.

ఇంకా ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే మన విద్యా వ్యవస్థ ఇప్పటికీ పాత పద్ధతుల్లోనే కొనసాగుతోంది. మార్కుల కోసం చదివే విద్య కాకుండా, ఉద్యోగాలు మరియు జీవన నైపుణ్యాలకు ఉపయోగపడే విద్య అవసరం. కాలేజీల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్, టెక్నాలజీ అవగాహన, ఇంటర్న్‌షిప్‌లు, స్కిల్ ట్రైనింగ్ తప్పనిసరి కావాలి. లేదంటే చదువు పూర్తయిన తర్వాత యువత నిరాశలోకి వెళ్లే పరిస్థితులు పెరుగుతాయి.

ప్రస్తుతం సమాజంలో నిరుద్యోగం కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాదు, మానసిక సమస్యగా కూడా మారుతోంది. ఉద్యోగం లేకపోవడం వల్ల చాలా మంది యువతలో ఆత్మవిశ్వాసం తగ్గిపోతోంది. కుటుంబ ఒత్తిళ్లు, సామాజిక ఒత్తిళ్లు, భవిష్యత్తుపై భయం కారణంగా మానసిక ఆందోళనలు పెరుగుతున్నాయి. కొందరు తీవ్ర నిర్ణయాలకు కూడా వెళ్తున్నారు. ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితి.

అందుకే ప్రభుత్వం, విద్యాసంస్థలు, సమాజం కలిసి యువతకు మార్గదర్శనం చేయాలి. ఏ ఐ ని అర్థం చేసుకునే శిక్షణ, కొత్త ఉద్యోగ అవకాశాలపై అవగాహన, స్టార్టప్‌లకు ప్రోత్సాహం, స్వయం ఉపాధి అవకాశాలు పెంచడం వంటి చర్యలు అత్యవసరం. అదే సమయంలో మానవీయ విలువలు, సృజనాత్మకత, సామాజిక బాధ్యతలను కూడా యువతలో పెంపొందించాలి. ఎందుకంటే ఏ ఐ ఎంత అభివృద్ధి చెందినా, మనిషి భావోద్వేగం, ఆలోచన, సృజనాత్మకతను పూర్తిగా భర్తీ చేయలేదు.

మొత్తానికి ఏ ఐ అనేది ఒక సవాలు కూడా, ఒక అవకాశం కూడా. దాన్ని ఎలా ఉపయోగించుకుంటామన్నదే భవిష్యత్తును నిర్ణయిస్తుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమను తాము మార్చుకుంటే, ఏ ఐ తో పోటీ పడటమే కాకుండా, ఏ ఐ ను ఉపయోగించి కొత్త ప్రపంచాన్ని నిర్మించే శక్తి వారిలో ఉంటుంది.

# అన్ని రోగాలకు ఒక్కటే మందు.. 30 రోజులు తాగి చూడండి.. ఆ తర్వాత




బాడీలో మెటబాలిజం పెరుగుతుంది. దీంతో మలబద్దకం సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల చర్మం, శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ జ్యూస్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్ చర్మం సాగే గుణాన్ని ప్రోత్సహిస్తాయి. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతోపాటు జుట్టు నల్లగా మారుతుంది. క్రమం తప్పకుండా ఏబీసీ జ్యూస్ తాగుతూ ఉండటం వల్ల యవ్వనంగా కనిపిస్తారు. యాపిల్, బీట్ రూట్, క్యారెట్ కలిపి చేసే దాన్నే ఏబీసీ జ్యూస్ అంటారు. ప్రతిరోజూ ఈ జ్యూస్ తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజూ ఏబీసీ జ్యూస్ ను తాగితే రోగ నిరోధక శక్తి స్థాయిలు అమాంతం పెరుగుతాయి. అలాగే శరీరంలో యాంటీ ఆక్సిడెంట్ల నిల్వ పెరుగుతుంది. ఈ మూడింటితో చేసే జ్యూస్ లో యాంటీ-ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ-రాడికల్స్‌తో పోరాడి ఆక్సీకరణ ఒత్తిడిని నియంత్రిస్తాయి. ఈ జ్యూస్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీర్ణ సంబంధ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఏబీసీ జ్యూస్ తీసుకోవటం వల్ల శరీరంలో తెల్ల రక్త కణాలు ఉత్పత్తి కూడా పెరుగుతుంది. రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది. ఈ జ్యూస్ చర్మానికి ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి. చర్మానికి సహజమైన రంగును ఇస్తాయి. చర్మంలో ఉన్న టాక్సిన్స్, మురికిని వదిలేస్తాయి. ఫలితంగా చర్మం కాంతివంతంగా మారుతుంది.


బరువు తగ్గాలనుకునే వారికి ఏబీసీ జ్యూస్ ఎంతో మేలు చేస్తుంది. దీనిలోని ఫైబర్ లక్షణాలు రోజంతా మిమ్మల్ని తక్కువ ఆహారం తినేలా చేస్తాయి. ఫలితంగా బరువు నియంత్రణలో ఉంటుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగు పడుతుంది. తీవ్రమైన అలసట, నీరసం ఉన్నవారు ఈ జ్యూస్‌ను తాగితే శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. బాడీలో మెటబాలిజం పెరుగుతుంది. దీంతో మలబద్దకం సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల చర్మం, శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ జ్యూస్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్ చర్మం సాగే గుణాన్ని ప్రోత్సహిస్తాయి. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతోపాటు జుట్టు నల్లగా మారుతుంది. క్రమం తప్పకుండా ఏబీసీ జ్యూస్ తాగుతూ ఉండటం వల్ల యవ్వనంగా కనిపిస్తారు.

## అలోవీరాతో అద్భుత ప్రయోజనాలు..
# ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..



అలోవీరా ఆంత్రాక్వినోన్స్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇవి మలబద్ధకానికి ప్రకృతి ఔషధంగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలోవీరాతో మీ జుట్టు మెరుస్తూ, స్మూత్‌గా మారిపోతుంది. జుట్టు రాలిపోయేవారు ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలుంటాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి అలోవీరాతో అనేక ప్రయోజనాలు ఉంటాయి. చర్మ సమస్యలతో పాటు డయాబెటిస్ రోగులకు అలోవీరా అద్భుతంగా పని చేస్తుంది. జిడ్డు చర్మంతో చాలా మంది ఇబ్బందిపడుతుంటారు. ఇలాంటి వారు కలబంద ఆకుని నీళ్లలో కాసేపు మరిగించి దాన్ని పేస్ట్‌లాగా వాడుకోవచ్చు. ఇలాంటి ఫేస్ మాస్క్‌తో మంచి ఫలితం ఉంటుంది. ముఖంలో ట్యాన్ సమస్యకు కూడా అలోవీరాతో చెక్ పెట్టొచ్చు. అలోవీరా గుజ్జును నిమ్మరసం, పసుపు వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంతో ట్యాన్ సమస్య తగ్గుతుంది. అలోవీరాను పచ్చిగా లేదా జ్యూస్ గా కూడా తీసుకోవచ్చు. ఫలితంగా చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంటాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అలోవీరా జ్యూస్ ద్వారా విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. మంచి ఆరోగ్య ఫలితాలు అందుతాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి. గుండె సంబధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంతో పాటు రోగనిరోధక వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలోనూ అలోవీరా జ్యూస్ అద్భుత మేలు చేస్తుంది. అలోవీరా ఆంత్రాక్వినోన్స్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇవి మలబద్ధకానికి ప్రకృతి ఔషధంగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలోవెరా గుజ్జునూ.. కొబ్బరి నూనెతో కలిపి తలకు పట్టిస్తే మంచి మేలు చేస్తుంది. దీంతో జుట్టు రిపేర్ అవుతుంది. చుండ్రు వదిలిపోతుంది. తలలోని మృత కణాలు తొలగిపోతాయి. మీ జుట్టు మెరుస్తూ, స్మూత్‌గా మారిపోతుంది. జుట్టు రాలిపోయేవారు ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలుంటాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి

## ప్రెగ్నెన్సీ సమయంలో ప్రయాణిస్తున్నారా?
# ఈ విషయం తప్పక తెలుసుకోండి..



గర్భిణీలు ప్రయాణాల సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే ఈ సమయంలో వారి ఆరోగ్యం చాలా సున్నితంగా ఉంటుంది. గర్భధారణ సమయంలో సాధారణంగానే చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. గర్భిణీలు ఈ సమయంలో తల్లి, బిడ్డ ఆరోగ్యం కోసం చాలా జాగ్రత్తగా ఉండాలని.. మనలో చాలా మందికి ట్రావెలింగ్ చాలా సరదా. అయితే అన్ని సమయాల్లో ఆ అలవాటు ఆనందాన్ని నింపదు. ముఖ్యంగా గర్భిణీలు ప్రయాణాల సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే ఈ సమయంలో వారి ఆరోగ్యం చాలా సున్నితంగా ఉంటుంది. గర్భధారణ సమయంలో సాధారణంగానే చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. గర్భిణీలు ఈ సమయంలో తల్లి, బిడ్డ ఆరోగ్యం కోసం చాలా జాగ్రత్తగా ఉండాలని అందుకే వైద్యులు పదే పదే సూచిస్తుంటారు. అయితే ప్రెగ్నెన్సి సమయంలో ప్రయాణించాలంటే అమ్మాయిలు కొన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే చిన్న నిర్లక్ష్యం కొన్నిసార్లు తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. అందువల్ల గర్భిణీ సుదీర్ఘ ప్రయాణానికి వెళ్లే ముందు ఈ కింది జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

**వైద్యుడిని సంప్రదించాలి**

ప్రెగ్నెన్సి సమయంలో అమ్మాయిలు దూర ప్రయాణాలు చేసే ముందు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా వారికి ఏవైనా దీర్ఘకాలిక వ్యాధులు ఉంటే లేదా రోజూ మందులు వాడుతుంటే.. ఇలాంటి వారు తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి. తనిఖీ తర్వాత డాక్టర్ మీకు సరైన సలహా ఇస్తారు.

**ఆహారంపై శ్రద్ధ**

గర్భిణీలు ప్రయాణాలలో జంక్ ఫుడ్, వేయించిన, కారంగా ఉండే ఆహారాన్ని తినకూడదు. అలాంటి ఆహారాన్ని తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. అందువల్ల ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు శుభ్రమైన నీళ్లు తాగాలి. అలాగే వీలైనంత వరకు కారంగా ఉండే ఆహారాన్ని తినకుండా నిరోధించాలి. ప్రయాణ సమయంలో అలసట చాలా సాధారణం. ముఖ్యంగా గర్భిణీలు సులువుగా అలసి పోతారు. కాబట్టి ఈ సమయంలో విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం. అలాగే తగినంత నిద్ర కూడా అవసరం. అలసట, నిద్ర లేకపోవడం మీ రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. నిద్ర లేకపోవడం అలసట, ఒత్తిడికి దారితీస్తుంది. కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగినంత విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం.

**సౌకర్యవంతమైన సీట్లను ఎంచుకోవాలి**

ప్రయాణ సమయంలో సౌకర్యవంతమైన సీటును ఎంచుకోవాలి. మీరు రైలులో ప్రయాణిస్తుంటే, వాష్‌రూమ్‌కు దగ్గరగా ఉన్న సీటును ఎంచుకోండి. ఎందుకంటే తరచుగా వాష్‌రూమ్‌కు వెళ్లాల్సి ఉంటుంది. వదులుగా, సౌకర్యవంతమైన దుస్తులు ధరించాలి. ముఖ్యంగా కారులో ప్రయాణిస్తుంటే మాత్రం సీటు బెల్ట్ ధరించడం గుర్తుంచుకోవాలి. అలాగే మీరు వెళ్లే ప్రదేశం వాతావరణం, ఆహారం, తాగునీటి గురించి ముందుగానే క్షుణ్ణంగా తెలుసుకోవాలి. ఎక్కి దిగాల్సిన ప్రదేశాలకు వెళ్లకుండా ఉండటమే మంచిది. మీరు వెళ్లే ప్రదేశం చుట్టుపక్కల ఉన్న ఆసుపత్రులు, వైద్యుల గురించి కూడా సమాచారం ముందే సేకరించాలి. ఒకవేళ ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే ఆ వైద్యుడిని సంప్రదించడంలో ఆలస్యం చేయకూడదు.

**ముఖ్యమైన మందులను వెంట తీసుకెళ్లాలి**

గర్భధారణ సమయంలో ప్రయాణించేటప్పుడు మందులను ఎల్లప్పుడూ మీతో తీసుకెళ్లాలి. దీన్ని నిర్లక్ష్యం చేయవద్దు. ప్రయాణ తేదీకి కొన్ని రోజుల ముందే వైద్యుడిని సందర్శించి, మీకు ఏదైనా సమస్య ఉంటే అతనికి తెలియజేయాలి. తద్వారా వైద్యులు మీకు అవసరమైన మందులను అందిస్తారు. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## డయాబెటిస్ రోగులకు దివ్యౌషధం..
# షుగర్‌ను కూకటివేళ్ల నుండి నయం చేసే దివ్యాస్త్రం..!



మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ బి6 కూడా ఉంటుంది. అరటి పూవ్వు మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారిస్తాయి. ఇందులో ఉండే ఐరన్ ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి హెల్ప్ చేస్తుంది. అరటి పువ్వు తింటే రక్తంలోని చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని అంటున్నారు..ఇందులో ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, ఫైబర్ రక్తంలో షుగర్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ అవుతుంది. అరటిపువ్వుతో ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అరటి పువ్వులో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఫైబర్, ప్రోటీన్స్, విటమిన్ ఎ, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం ఉంటాయి. ఎముకలను బలంగా ఉంచడంలో ఇవి సహాయపడతాయి. అరటి పువ్వులో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అరటి పువ్వులో విటమిన్లు ఏ సీ పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. సీజనల్ జబ్బులు రాకుండా వ్యాధులను నివారిస్తాయి. దీనిలో ఉండే మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ముఖ్యంగా దీనిలో ఉండే విటమిన్ బి6.. మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అరటి పువ్వును ఆహారంలో భాగంగా చేసుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. దీర్ఘకాలిక వ్యాధులు కూడా తగ్గుతాయి. అరటి పువ్వులో మెగ్నీషియం చాలా సమృద్ధిగా ఉంటుంది. మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ బి6 కూడా ఉంటుంది. అరటి పూవ్వు మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారిస్తాయి. ఇందులో ఉండే ఐరన్ ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి హెల్ప్ చేస్తుంది. అరటి పువ్వు తింటే రక్తంలోని చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని అంటున్నారు..ఇందులో ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, ఫైబర్ రక్తంలో షుగర్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ అవుతుంది. అరటి పువ్వులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నొప్పి, వాపులు, ఆర్థరైటిస్ వంటి సమస్యల్ని ఇవి తొలగిస్తాయి. అరటి పువ్వును తీసుకుంటే ఒత్తిడి తగ్గుతుంది. ఆందోళన, డిప్రెషన్ వంటి బాధలు కూడా ఉండవు. అరటి పువ్వు తీసుకుంటే పాలిచ్చే తల్లుల్లో పాల ఉత్పత్తి పెరుగుతుంది. బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది.

# చక్కెర ఎగుమతులపై కేంద్రం నిషేధం

**సెప్టెంబర్ 30 వరకు ఆంక్షలు**

**ముడిచక్కెర, తెల్ల చక్కెర, శుద్ధి చేసిన చక్కెర ఇలా**

**అన్ని రకాల ఎగుమతులపై నిషేధం**

**ఇప్పటికే ఎగుమతి ప్రక్రియలో ఉన్న కన్సైన్‌మెంట్‌లకు**

**మినహాయింపు**



దేశంలో చక్కెర నిల్వలను పెంచడంతో పాటు, సామాన్యుడిపై ధరల భారం పడకుండా కేంద్రం అప్రమత్తమైంది. చక్కెర ఎగుమతులపై నిషేధం తక్షణమే అమల్లోకి వచ్చేలా ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఏడాది సెప్టెంబర్ 30 వరకు ఈ ఆంక్షలు కొనసాగనున్నాయి. ముడి చక్కెర, తెల్ల చక్కెర, శుద్ధి చేసిన చక్కెర ఇలా అన్ని రకాల ఎగుమతులపై ఈ నిషేధం వర్తిస్తుంది. ఐరోపా సమాఖ్య, అమెరికాకు కోటా ఒప్పందాల ప్రకారం జరిగే ఎగుమతులకు ఈ ఆంక్షలు ఉండవు. ప్రభుత్వాల మధ్య జరిగే ఒప్పందాలు, ఇప్పటికే ఎగుమతి ప్రక్రియలో ఉన్న కన్సైన్‌మెంట్‌లకు మినహాయింపు ఉంటుందని కేంద్ర వర్గాలు తెలిపాయి. అంతర్జాతీయ పరిస్థితులు, ఇరాన్ యుద్ధం కారణంగా తలెత్తే అనిశ్చితిని దృష్టిలో ఉంచుకుని, దేశీయ అవసరాలకే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది. ఇప్పటికే భౌతిక ఎగుమతి ప్రక్రియలో ఉన్న సరకుల కోసం తాత్కాలిక ఏర్పాట్లను కూడా ప్రభుత్వం వివరించింది. ఉత్తర్వులు జారీ చేసేముందు ఓడలోకి చక్కెరను లోడ్ చేయడం, ప్రారంభమైన రవాణాలు కొనసాగించడానికి అనుమతి ఉందని తెలిపింది. షిప్పింగ్ బిల్లులు దాఖలు చేసి, కేటాయించిన రొటేషన్ నంబర్‌తో ఓడలు ఇప్పటికే భారతీయ ఓడరేవుల్లో సిద్ధంగా ఉన్నా ఎగుమతులు చేసుకోవచ్చని సూచించింది. ఇప్పటికే కస్టమ్స్ లేదా కస్టోడియన్‌లకు అప్పగించి, ధ్రువీకరించిన ఆధారాలతో ఎలక్ట్రానిక్ సిస్టమ్‌ల్లో నమోదు చేసిన సరకులకు కూడా తక్షణ నిషేధం నుంచి మినహాయింపు ఉందని వివరించింది. అయితే, ఇతర దేశాల నిర్దిష్ట ఆహార భద్రతా అవసరాలను తీర్చడానికి, ఆయా ప్రభుత్వాల నుంచి అధికారిక అభ్యర్థన ఉన్నా ఎగుమతులను అనుమతించవచ్చని కూడా ప్రభుత్వం పేర్కొంది. అయితే, పూర్తి నిషేధం ఉన్నప్పటికీ ప్రభుత్వం కొన్ని అంతర్జాతీయ బాధ్యతలు, ఇప్పటికే ఉన్న పథకాలకు నిర్దిష్ట మినహాయింపులను ఇచ్చింది. కోటాల కింద యూరోపియన్ యూనియన్, అమెరికాకు ఎగుమతి చేసే చక్కెరపై ఈ నిషేధం వర్తించదని తెలిపింది. సంబంధిత పబ్లిక్ నోటీసుల్లో నిర్దేశించిన విధానాల ప్రకారం ఈ ఎగుమతులు కొనసాగుతాయని పేర్కొంది. 2025-26 సంవత్సరానికి (అక్టోబర్ నుంచి సెప్టెంబర్ వరకు) ఆహార మంత్రిత్వ శాఖ మొదటగా 15 లక్షల టన్నుల చక్కెర ఎగుమతులకు అనుమతించింది. ఆ తర్వాత అదనంగా 5,00,000 టన్నుల పూల్‌ను తెరవగా, అందులో కేవలం 87,587 టన్నులకు మాత్రమే ఆమోదం లభించింది. ఫలితంగా దాదాపు 16 లక్షల టన్నుల చక్కెర మాత్రమే ఎగుమతికి అనుమతి లభించింది. ఆహార మంత్రిత్వ శాఖ, చక్కెర మిల్లులు మొత్తం 2025-26 మార్కెటింగ్ సంవత్సరంలో 7.5-8 లక్షల టన్నుల రవాణాను అంచనా వేశాయి. మహారాష్ట్ర, కర్ణాటకల్లో అధిక ఉత్పత్తి కారణంగా 2025-26 మార్కెటింగ్ సీజన్‌లో ఏప్రిల్ వరకు భారతదేశ చక్కెర ఉత్పత్తి 7.32 శాతం పెరిగి 27.52 మిలియన్ టన్నులకు చేరుకుందని పరిశ్రమల సంస్థ వెల్లడించింది. 2025-26 మార్కెటింగ్ సీజన్‌లో ఇథనాల్ మళ్లింపు తర్వాత మొత్తం ఉత్పత్తి 29.3 మిలియన్ టన్నులుగా ఉంటుందని అంచనా వేసింది. అంతకుముందు 2024-25లో నమోదైన 26.12 మిలియన్ టన్నులుగా ఉంది. 2022 అక్టోబర్లో భారతదేశం చక్కెర ఎగుమతులపై ఆంక్షలు విధించింది. ఆ తర్వాత ఆంక్షలను ఎప్పటికప్పుడు పొడిగిస్తూ వచ్చింది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద చక్కెర ఉత్పత్తిదారు అయిన భారత్ చక్కెర మిల్లుల మధ్య దామాషా పద్ధతిలో కేటాయిస్తూ ఎగుమతులను ప్రభుత్వ నియంత్రణలో ఉంచుతుంది. ద్రవ్యోల్బణ ఆందోళనలు, పశ్చిమాసియా ఘర్షణ వల్ల నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది.

# భారత ఎకానమీకి ఏఐ బూస్ట్- 2030 నాటికి రూ.47 లక్షల కోట్లు యాడ్!

**ఏఐలో భారత్‌కు అవకాశాలు ఎక్కువే**

**ఏఐ స్వీకరణలో వెనుకంజలో ఉన్నామన్న 72 శాతం భారత కంపెనీలు**

**2030 నాటికి 35 కోట్ల మందికిపైగా ఏఐ నిపుణులు అవసరం**



2030 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థకు దాదాపు రూ.47.81 లక్షల కోట్ల (500 బిలియన్ డాలర్ల)కు పైగా దోహదపడే సామర్థ్యం కృత్రిమ మేధ (ఏఐ)కు ఉందని అంచనా వేశారు. అమెరికన్ కంపెనీ ఐబీఎం, భారత ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖకు చెందిన ఇండియాఏఐ మిషన్ సంయుక్తంగా నిర్వహించిన తాజా అధ్యయనంలో ఈ కీలక అంశాన్ని గుర్తించారు. ఇందులో భాగంగా భారత్‌లోని వివిధ సంస్థలు, పరిశ్రమలలో వేర్వేరు నాయకత్వ స్థాయిల్లో సేవలను అందిస్తున్న 1,500 మందికిపైగా నిర్వాహకులు, ఉన్నతాధికారులను సర్వే చేశారు. ఆయా కంపెనీలు, పరిశ్రమల్లోని చీఫ్ ఎక్స్‌పీరియన్స్ ఆఫీసర్ల (జశూం) అభిప్రాయాలనూ సేకరించారు. ఈ సర్వేకు అదనంగా మరో 405 మంది భారతీయ ఎగ్జిక్యూటివ్‌లతో (ఉన్నతాధికారులు) ఒక పల్స్ సర్వేను కూడా నిర్వహించారు. సర్వేలో పాల్గొన్న భారతీయ వ్యాపార నిర్వాహకుల్లో 80 శాతం మంది ఏఐ పెట్టుబడులు దేశ జీడీపీ వృద్ధిని నేరుగా ప్రభావితం చేస్తాయనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈమేరకు వివరాలతో 'ఫ్రం ప్రామిస్ టు పవర్ : హౌ ఏఐ ఈజ్ రీడిఫైనింగ్ ఇండియాస్ ఎకనామిక్ ఫ్యూచర్' శీర్షికన అధ్యయన నివేదికను విడుదల చేశారు. 2030 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థకు దాదాపు రూ.47.81 లక్షల కోట్ల (500 బిలియన్ డాలర్ల)కుపైగా దోహదపడే సామర్థ్యం కృత్రిమ మేధ (ఏఐ)కు ఉంది. తద్వారా ప్రపంచంలో అత్యంత వేగవంతంగా ఏఐ ఆధారిత ఆర్థిక వ్యవస్థలుగా ఎదిగే దేశాల జాబితాలోకి భారత్ చేరుతుంది. భారతదేశం స్థాయిలో జనాభా, డిజిటల్ సామర్థ్యం, ఉన్నత ఆశయాలతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలోకి అడుగుపెడుతున్న దేశాలు ప్రపంచంలో చాలా తక్కువగానే ఉన్నాయనే అభిప్రాయం సర్వేలో పాల్గొన్న వారిలో వ్యక్తమైంది. 2030 నాటికి భారత్ ఒక అగ్రగామి ఏఐ దేశంగా అవతరిస్తుందని సుమారు 73 శాతం మంది భారతీయ ఎగ్జిక్యూటివ్‌లు అభిప్రాయపడ్డారు. విస్తారమైన మార్కెట్, డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలు, ప్రపంచంలోనే అతిపెద్ద సంఖ్యలో ఐటీ నిపుణులు ఉండటం అనే అంశాలు భారత్‌కు కలిసొస్తాయనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ సర్వేలో పాల్గొన్న కంపెనీలు, పరిశ్రమల్లో 72 శాతం, తాము ఏఐ టెక్నాలజీ స్వీకరణ విషయంలో ఇతర అంతర్జాతీయ కంపెనీల కంటే వెనుకంజలో ఉన్నామని అంగీకరించాయి. కంపెనీలు, పరిశ్రమల్లో ఐటీ, హెచ్‌ఆర్, ఫైనాన్స్, ఆపరేషన్స్, సేల్స్ విభాగాలు ఉంటాయి. ఐటీ సహా అన్ని విభాగాలకూ ఏఐ సేవలను విస్తరిస్తే దాన్ని క్రాస్ ఫంక్షనల్ ఇన్వెస్ట్‌మెంట్ అంటారు. ప్రస్తుతం భారత్‌లోని కేవలం 15 శాతం కంపెనీలే క్రాస్ ఫంక్షనల్ ఇన్వెస్ట్‌మెంట్ ద్వారా అన్ని విభాగాల్లో ఏఐ టెక్నాలజీ వినియోగాన్ని పెంచుతున్నాయి. మిగితా 85 శాతం కంపెనీలు ఈవిషయంలో ఇంకా పైలట్ దశలోనే ఉన్నాయి. భారత్‌లో ఇప్పటికీ చౌకైన, సురక్షితమైన క్లౌడ్ మౌలిక సదుపాయాల కొరత ఉందని సర్వేలో పాల్గొన్న 77 శాతం కంపెనీలు, పరిశ్రమలు చెప్పాయి. తమ సంస్థల్లో ఏఐ సేవల విస్తరణకు క్లౌడ్ మౌలిక సదుపాయాల కొరతే పెద్ద ఆటంకంగా మారిందని తెలిపాయి. ఏఐ వ్యవస్థలు సరిగ్గా పనిచేయాలంటే వాటికి నాణ్యమైన డేటా చాలా అవసరం. ర్వేలో పాల్గొన్న 57 శాతం మంది ఎగ్జిక్యూటివ్‌లు తమ సంస్థలలో ఉన్న డేటా అంతా ఒకే నాణ్యతతో లేదన్నారు. దానివల్లే ఏఐని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోతున్నామని చెప్పారు. తమ సంస్థల్లోని కేవలం 30 శాతం మంది ఉద్యోగులే వ్యాపారాలకు అవసరమైన స్థాయిలో ఏఐ అక్షరాస్యతను కలిగి ఉన్నారని సర్వేలో పాల్గొన్నవారు తెలిపారు. ఇంత భారీగా ఏఐ నిపుణుల కొరత ఉండటం అనేది ఏఐ సేవల విస్తరణకు పెద్ద సవాల్‌గా మారిందన్నారు. భవిష్యత్ అవసరాలను తీర్చడానికి, 2030 నాటికి తమ సంస్థల్లోని ఏఐ నిపుణుల సంఖ్య కనీసం 57 శాతానికి పెరగాలని సర్వేలో పాల్గొన్న వారు చెప్పారు. ఈ లెక్కన 2030 నాటికి భారత్‌లోని పరిశ్రమలు, కంపెనీల కోసం 35 కోట్ల మందికిపైగా ఏఐ నిపుణులు అవసరమని అధ్యయన నివేదిక అంచనా వేసింది. 'భారతదేశం ఇకపై కేవలం ప్రపంచ ఏఐ చర్చలో పాల్గొనడమే కాకుండా, దాన్ని తీర్చిదిద్దడంలోనూ సహాయపడుతుంది. మా దృక్పథం స్పష్టం. ఏఐ టెక్నాలజీ మనదేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిణామం చెందాలి. అది సమ్మిళిత వృద్ధికి, జాతీయ పురోగతికి దోహదపడాలి. వికసిత భారత్ దార్శనికతకు అనుగుణంగా విశ్వాసం, నైతికత, జాతీయ సార్వభౌమత్వాలను ప్రాతిపదికలుగా కలిగిన మానవ కేంద్రీకృత ఏఐ విధానాన్ని మేం ముందుకు తీసుకెళ్తున్నాం' అని భారత ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్ తెలిపారు. 'భారత ఆర్థిక వ్యవస్థకు అత్యంత శక్తివంతమైన వృద్ధిని అందించే మాధ్యమంగా ఏఐ మారగలదు. ఏఐ టెక్నాలజీ స్వీకరణ స్థాయితో పాటు పటిష్టమైన డేటా పునాదులు, హైబ్రిడ్ ఆర్కిటెక్చర్‌లు, ఐటీ నిపుణులు, విశ్వసనీయమైన ఏఐ ఏజెంట్లు, వ్యవస్థలను నిర్మించగల దేశీయ సంస్థలు భారతదేశాన్ని ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. ఏఐ నైపుణ్యాలు, నిర్వహణ, మౌలిక సదుపాయాలలో సరైన పెట్టుబడులు పెడితే భారతదేశం ఏఐ ఆశయాలను సాధించి, వాటితో ఆర్థిక ఉన్నతిని అందుకోవచ్చు' అని ఐబీఎం ఇండియా అండ్ సౌత్ ఏషియా మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ పటేల్ చెప్పారు.

# బ్యాంక్ అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరూ "ఈ రూల్స్" తెలుసుకోవాలి!

**కొన్ని సందర్భాల్లో పరిహారం లభిస్తుంది!**

**మీకు బ్యాంక్ అకౌంట్ ఉందా**

**ఈ విషయాలు తెలుసుకుంటే ఎన్నో విధాలుగా**

**మేలు జరుగుతుందని నిపుణుల సూచన!**




ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరికీ బ్యాంక్ అకౌంట్ ఉంది. ఎలాంటి చిన్న ఆర్థిక లావాదేవీలు నిర్వహించాలన్నా ఏదో ఒక బ్యాంకులో ఖాతా ఉండాల్సిందే. అందుకే మెజార్టీ పీపుల్ రెండు మూడు అకౌంట్లు ఓపెన్ చేస్తుంటారు. అంతేకాకుండా అవసరాలను బట్టి రకరకాల రుణాలు కూడా తీసుకుంటుంటారు. ఇంతవరకు బానే ఉన్నా చాలా మందికి బ్యాంక్ రూల్స్ సరిగ్గా తెలియవు. మరీ ముఖ్యంగా గ్రామాల్లో ఉండేవారికి. దీంతో ఆయా పనుల కోసం రోజుల తరబడి తిరుగుతుంటారు. ఈ క్రమంలోనే ప్రజలు తెలుసుకోవాల్సిన రూల్స్‌ను మీకోసం తీసుకొచ్చాం. వీటిని తెలుసుకోవడం వల్ల ఆయా సందర్భాల్లో బ్యాంకుల నుంచి పరిహారం కూడా పొందొచ్చు. ఇంతకీ ఆ రూల్స్ ఏంటో ఈ స్టోరీలో చూద్దాం. ట్రాన్సాక్షన్ ఫెయిల్ అయితే: అకౌంట్లో డబ్బులు కట్ అవుతాయి. కానీ, ఏటీఎం నుంచి డబ్బులు రావు. ఈ సమస్యను చాలా మంది ఫేస్ చేసే ఉంటారు. అయితే, ఇలాంటి ప్రాబ్లమ్ ఎదురైనప్పుడు ఏం చేయాలో తెలియక ఆందోళన చెందుతుంటారు. ఈ నేపథ్యంలోనే రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కొన్ని మార్గదర్శకాలు తీసుకొచ్చింది. విఫలమైన లావాదేవీలను టర్న్ అరౌండ్ టైమ్(టీఏటీ) పద్ధతిలో పరిష్కరించాలని బ్యాంకులను ఆర్‌బీఐ ఆదేశించింది. పరిష్కారంలో జాప్యం జరిగితే నష్టపరిహారం చెల్లించాలని కూడా బ్యాంకులకు స్పష్టం చేసింది. ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం వినియోగదారుడు ఏటీఎమ్ వద్ద లావాదేవీలు నిర్వహించినప్పుడు, అకౌంట్ నుంచి నగదు డెబిట్ అయ్యి ఏటీఎమ్ నుంచి డబ్బులు రాకపోతే.. ట్రాన్సాక్షన్ జరిగిన రోజు నుంచి 5 పనిదినాల్లో ఆ సమస్యను పరిష్కరించాలి. ఒకవేళ 5 రోజులలో పరిష్కరించకపోతే సదరు బ్యాంక్ గడువు ముగిసిన నాటి నుంచి నష్టపరిహారంగా.. రోజుకు రూ.100 ఆయా ఖాతాదారునికి చెల్లించాల్సి ఉంటుంది. ఈ రూల్ కేవలం ఏటీఎం ట్రాన్సాక్షన్ మాత్రమే కాకుండా ఆన్‌లైన్, పర్సన్ టూ పర్సన్ వంటి లావాదేవీలకు వర్తిస్తుంది. హోమ్ లోన్ విషయంలో: నేటి రోజుల్లో చాలా మంది సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు గృహరుణాలు తీసుకుంటున్నారు. అయితే హోమ్ లోన్ కోసం అప్లై చేసినప్పుడు తాకట్టు కింద బ్యాంకులు కొన్ని డాక్యుమెంట్స్ తీసుకుంటాయి. అలాగే మీరు ఏయే పత్రాలను సమర్పించారో లోన్ మంజూరు సమయంలో బ్యాంకు వాటి వివరాలను మీకు తెలియజేస్తుంది. లోన్ పూర్తి కాగానే బ్యాంకు నుంచి మీరు తాకట్టు పెట్టిన డాక్యుమెంట్స్ తీసుకోవాలి. ఏ ఒక్కదాన్నీ బ్యాంకులు లేదా ఫైనాన్స్ కంపెనీలు అట్టిపెట్టుకునే అధికారం లేదు. దీనికి సంబంధించి 2023లో నిర్దిష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది ఆర్బీఐ. దాని ప్రకారం.. లోన్ పూర్తిగా చెల్లించిన 30 రోజుల లోపు ఆస్తి పత్రాలను (చర లేదా స్థిరాస్తుల పత్రాలు) బ్యాంకులు ఇవ్వాలి. ఈ డాక్యుమెంట్స్‌ను తిరిగి ఇవ్వడంలో లేదా రిజిస్ట్రార్ కార్యాలయంలో ఛార్జ్ (ాఱవఅ) తొలగింపు ఫారమ్ దాఖలు చేయడంలో ఆలస్యం జరిగితే, ఆ ఆలస్యానికి గల కారణాలను (రెగ్యులేటెడ్ ఎంటిటీ) కస్టమర్‌కు తెలియజేయాలి. ఒకవేళ ఆ ఆలస్యం బ్యాంకు నిర్లక్ష్యం వల్ల జరిగితే, ఆలస్యమైన ప్రతి రోజుకూ రూ. 5 వేల చొప్పున కస్టమర్‌కు పరిహారం చెల్లించాలి. ఈ రూల్ డిసెంబర్ 1, 2023 తర్వాత లోన్ క్లోజ్ అయిన అన్ని కేసులకూ వర్తిస్తుంది. క్రెడిట్ కార్డ్ విషయంలో రూల్స్ ఇలా: ఉద్యోగులు, వ్యాపారులు, సామాన్యులు ఇలా ప్రతి ఒక్కరూ క్రెడిట్ కార్డ్ తీసుకుంటున్నారు. ప్రయోజనాలు ఎక్కువ ఉండటం వల్ల చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. అయితే, కొద్దిమంది టైమ్ టు టైమ్ బిల్లులు కట్టలేక సహా ఇతర కారణాల వల్ల క్రెడిట్ కార్డ్ క్లోజ్ చేయమని ఆయా బ్యాంకుల్లో అప్లికేషన్ పెట్టుకుంటుంటారు. కానీ, ఈ విషయంలో బ్యాంకులు ఆలస్యం చేస్తుంటాయి. అయితే మీకు తెలుసా? క్రెడిట్ కార్డ్ క్లోజ్ చేయమని అప్లికేషన్ ఇచ్చిన 7 రోజుల్లో పని పూర్తి కావాలి. అలా అవ్వని పక్షంలో 7 రోజుల పూర్తైన తర్వాత నుంచి రోజుకు రూ.500 పరిహారంగా చెల్లించాలి.

# ఈపీఎఫ్‌వో కీలక నిర్ణయం

**ఇకపై రిటైర్మెంట్ ఫండ్స్‌కు ఆటోమేటిక్ విత్‌డ్రా సదుపాయం**

**కీలక నిర్ణయం తీసుకున్న ఈపీఎఫ్‌వో**

**అడ్వాన్స్ విత్‌డ్రాకే పరిమితమైన ఆటోమేటిక్ విధానం**

**ఇకపై రిటైర్మెంట్ సమయంలోనూ!**




ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ నగదు విత్‌డ్రా విధానాన్ని మరింత సులభతరం చేసేందుకు సిద్ధం అవుతోంది. ఎంప్లాయి రిటైర్మెంట్ సమయంలో ఫండ్స్ విత్‌డ్రా ప్రాసెస్‌ను ఆటోమేట్ చేయనుంది. ఈ సదుపాయంతో రిటైర్మెంట్ అయిన కొద్ది రోజులకే సంబంధిత వ్యక్తి బ్యాంక్ అకౌంట్‌లోకి మొత్తం ఫండ్ క్రెడిట్ అయ్యేలా చర్యలు తీసుకోబోతోందని ఈపీఎఫ్‌వో ఉన్నత స్థాయి వర్గాలు తాజాగా వెల్లడించాయి. అయితే ఈపీఎఫ్‌కు సంబంధించి అడ్వాన్స్ ఫండ్స్ విత్‌డ్రాలో ప్రస్తుతం రూ.5 లక్షల వరకు మాత్రమే ఆటోమేట్ విధానం అమలు అవుతోంది. క్లెయిమ్ చేసిన తర్వాత మూడు రోజుల్లో ఫండ్ అకౌంట్‌లో క్రెడిట్ అవుతోంది. అయితే ఇదే విధానాన్ని రిటైర్మెంట్ అయ్యే వారి విషయంలో కూడా వర్తింపజేసేలా ఈపీఎఫ్ఓ ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు సెంట్రల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ రమేశ్ కృష్ణమూర్తి తాజాగా లేబర్ కోడ్‌ల అంశంపై అసోచామ్ నిర్వహించిన సెమినార్‌లో వెల్లడించారు. దీంతోపాటుగా ప్రస్తుతం అడ్వాన్స్ నిధుల ఉపసంహరణలో ఉన్న ఈ ఆటో విత్‌డ్రా సదుపాయాన్ని ఫైనల్ సెటిల్‌మెంట్‌కూ త్వరలో వర్తింపజేయనున్నట్లు రమేశ్ కృష్ణమూర్తి వెల్లడించారు. అంతేకాకుండా ఒక ఉద్యోగి ఒక కంపెనీ నుంచి మరో కంపెనీకి మారేటప్పుడు పీఎఫ్ అకౌంట్‌లో ఉన్న మొత్తాన్ని కూడా ఆటో ట్రాన్స్‌ఫర్ చేసేలా కొత్త సదుపాయాన్ని తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ఇక నుంచి మాన్యువల్‌గా ఏమీ చేయాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. వీటితోపాటుగా కొత్త లేబర్ కోడ్‌లకు అనుగుణంగా ఈపీఎఫ్ స్కీమ్ 1952, డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ స్కీమ్ 1976, ఎంప్లాయి పెన్షన్ స్కీమ్ 1995కు సంబంధించిన రూల్స్‌ను కూడా త్వరలోనే మళ్లీ పరిశీలించున్నట్లు చెప్పారు.

# ఏ క్షణమైనా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే ఛాన్స్

**ఆర్‌బీఐ గవర్నర్**

**పెరిగిన ఆయిల్ ధరలను ఇప్పటివరకు ప్రభుత్వమే భరించింది**

**యుద్ధం ఇలానే కొనసాగితే ధరల ప్రభావం వినియోగదారులపై పడే అవకాశం ఉంది**

**ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా**




పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా చమురు ధరలు ఆకాశాన్నంటాయి. ఈ నేపథ్యంలో ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. పెరిగిన చమురు ధరలను ఇప్పటివరకు ప్రభుత్వమే భరించిందని గుర్తుచేశారు. అయితే పరిస్థితి ఇలానే కొనసాగితే, ధరల ప్రభావం వినియోగదారులపై పడే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్), స్విస్ నేషనల్ బ్యాంక్ సంయుక్తంగా నిర్వహించిన 12వ ఉన్నత స్థాయి అంతర్జాతీయ ద్రవ్య విధాన సదస్సులో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. "పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మొదలై ఇప్పటికే సుమారు 75 రోజులు అయ్యింది. ఇప్పటి వరకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగినప్పటికీ ప్రభుత్వమే వాటిని భరిస్తూ వచ్చిది. అయితే, యుద్ధం ఇలానే కొనసాగితే ధరలు ఏ క్షణమైనా పెంచే అవకాశం ఉంది. "కొవిడ్ మహమ్మారి కాలంలో జీడీపీలో 9.2 శాతంగా ఉన్న ద్రవ్య లోటును దాదాపు 4.3 శాతానికి తగ్గించడం ద్వారా ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటించిందని, ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కృషి చేసిందని మల్హోత్రా తెలిపారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ద్రవ్యోల్బణ అంచనాలను అదుపులో ఉంచడానికి ద్రవ్య విధానం ముఖ్యమైనదని, అయితే అది ఒక్కటే ప్రధాన సరఫరా-సరుకు లోటు సమస్యలను ఎదుర్కొనడానికి సరిపోకపోవచ్చని ఆయన పేర్కొన్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలను దృష్టిలో ఉంచుకొని, నిరంతర అనిశ్చితుల మధ్య పనిచేయడానికి కేంద్ర బ్యాంకులు అలవాటు పడ్డాయని మల్హోత్రా చెప్పారు. ఆర్థిక నమూనాలు, మారుతున్న ప్రవర్తనా విధానాలు, అందుబాటులోకి వచ్చే డేటాకు సంబంధించిన అనిశ్చితులను ద్రవ్య విధానం క్రమం తప్పకుండా ఎదుర్కొంటుందని, అందుకే తీవ్ర అనిశ్చితి నెలకొన్న సమయాల్లో పాలసీదారులు అత్యంత ఖచ్చితమైన నిర్ణయాల కోసం చూడకుండా, జాగ్రత్తలపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. విశ్వసనీయతను కాపాడుకోవడానికి, ద్రవ్యోల్బణ అంచనాలను అదుపు చేయడానికి ఇలాంటి పరిస్థితుల్లో క్రమబద్ధత, పాలసీ కమ్యూనికేషన్, కేంద్ర బ్యాంక్ స్వయంప్రతిపత్తి మరింత ముఖ్యమైనవని ఆయన స్పష్టం చేశారు. సరఫరా లోటుకు సంబంధించి భారతదేశానికి ఉన్న సున్నితత్వాన్ని గవర్నర్ ప్రస్తావిస్తూ, తాజా సవరణ తర్వాత వినియోగదారుల ధరల సూచీ బాస్కెట్‌లో ఆహార వస్తువుల వాటా దాదాపు 46 శాతం నుంచి తగ్గినా, ఇప్పటికీ అది దాదాపు 40 శాతంగా ఉందని అన్నారు. అందుకే దేశం ఈ ప్రభావానికి ఎక్కువగా గురవుతుందని చెప్పారు. తాత్కాలిక, స్వల్పకాలిక సరఫరా లోటులను కొన్నిసార్లు పట్టించుకోకుండా వదిలేయవచ్చని, అయితే వీటి ద్వితీయ శ్రేణి ప్రభావాలు విస్తృత ఆర్థిక వ్యవస్థ అంతటా వ్యాపించి, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు సాధారణీకరణ చెందితే పాలసీదారులు తప్పనిసరిగా జోక్యం చేసుకోవాలని మల్హోత్రా పేర్కొన్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న తరుణంలో, ఆ ప్రాంతంపై భారతదేశం ఆధారపడటాన్ని కూడా మల్హోత్రా హైలైట్ చేశారు. భారతదేశ మొత్తం దిగుమతులలో ఆరో వంతు ఆ ప్రాంతం నుంచే వస్తుండగా, ఎగుమతులలో ఆరో వంతు అక్కడికే వెళ్తున్నాయని ఆయన చెప్పారు. దీనికి తోడు, విదేశాల నుంచి వచ్చే నిధులలో దాదాపు 40 శాతం, ఎరువుల దిగుమతులలో 40 శాతం, గ్యాస్ సరఫరాలో దాదాపు 60 శాతం ఆ ప్రాంతంతోనే ముడిపడి ఉన్నాయని, ఇది ఆ ప్రాంత పరిణామాలకు భారతదేశాన్ని ఎంతగానో గురిచేస్తుందని వివరించారు. ఇటువంటి వాతావరణంలో, వేగంగా మారుతున్న అంతర్జాతీయ, దేశీయ పరిస్థితులకు అనుగుణంగా ద్రవ్య విధానం అత్యంత అనువైనదిగా, చురుకైనదిగా, వేగవంతమైనదిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.





## శర్వానంద్--శ్రీను వైట్ల క్రేజీ కాంబో.. హీరోయిన్‌గా మానస!

శర్వానంద్ వరుస విజయాలతో దూసుకుపోతూ ఇప్పుడు కామెడీ కింగ్ శ్రీను వైట్లతో కొత్త ప్రాజెక్ట్‌ను ఖరారు చేశారు. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో కూడిన ఈ సినిమా వినోదానికి సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్ జోడించబోతున్నట్లు సమాచారం. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత అనిల్ సుంకర నిర్మాణంలో జులై 2026 నుంచి షూటింగ్ ప్రారంభమై వచ్చే సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో శర్వానంద్ సరసన నటించబోయే హీరోయిన్‌గా మొదట పూజా హెగ్డే, మమితా బైజు వంటి స్టార్ హీరోయిన్ల పేర్లు ప్రచారంలోకి వచ్చినా తాజా సమాచారం ప్రకారం 'మిస్ ఇండియా' రన్నరప్ మానస వారణాసి ఎంపికైనట్లు టాలీవుడ్ టాక్. ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాలో తన నటనతో మానస మంచి గుర్తింపు తెచ్చుకుంది. దాంతో మానస, శర్వాతో జోడీ కట్టడం ఫ్రెష్ ఫీల్‌ను తెస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ తుది దశలో ఉంది. త్వరలోనే హీరోయిన్‌తో పాటు ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రస్తుతం సంపత్ నంది దర్శకత్వంలో 1960ల నాటి పీరియడ్ డ్రామా 'భోగి' షూటింగ్‌లో శర్వానంద్ బిజీగా ఉన్నారు. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. ఉత్తర తెలంగాణ – మహారాష్ట్ర ప్రాంతాలతో ముడిపడిన ఈ పీరియాడిక్ స్టోరీని పాన్ ఇండియా రేంజ్‌లో నిర్మిస్తున్నారు. ఇందులో రోహిత్ పాఠక్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ నిర్మించిన ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. 'భోగి' చిత్రం ఆగష్టు 28, 2026న థియేటర్లలో విడుదల కానుంది.

## వన్స్‌మోర్.. అల్లు అర్జున్‌తో 'బుట్టబొమ్మ' రొమాన్స్..!

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ ప్రస్తుతం రాకా సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఇదిలా ఉంటే మరోవైపు తమిళ దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చేశాడు. ాూా23గా రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్ అయ్యేలా చేస్తోంది. పొడుగు కాళ్ల సుందరి పూజా హెగ్డే ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించనుందట.


పూజా హెగ్డే ఇప్పటికే బన్నీతో కలిసి దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురంలో సినిమాల్లో నటించింది. సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసిన ఈ బుట్టబొమ్మ మరోసారి అల్లు అర్జున్‌తో నటించబోతుందన్న వార్తను మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు, ఫాలోవర్లు ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. ప్రస్తుతం ాూా23 ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. అల్లు అర్జున్ నటిస్తోన్న రాకా షూటింగ్ పూర్తయిన తర్వాత ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్లనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. గతేడాది రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నటించిన కూలీ సినిమాలో మోనికా సాంగ్‌లో మెరిసింది. విజయ్‌తో నటించిన జయనాయగన్ విడుదలకు రెడీ అవుతోంది. తెలుగులో దుల్కర్ సల్మాన్ ణు41లో హీరోయిన్‌గా నటిస్తోంది. మరోవైపు తమిళంలో నటిస్తోన్న కాంచన 4 చిత్రీకరణ దశలో ఉంది.





## ఇక 7 రోజులు మాత్రమే'.. బర్త్ డేకు బిగ్ సర్‌ప్రైజ్

జూనియర్ ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తోన్న పీరియాడికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ డ్రాగన్(ప్రచారంలో ఉన్న టైటిల్). ఈ చిత్రంలో కాంతార బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమా అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈనెల 20న యంగ్ టైగర్ బర్త్ డేకు ఏదైనా సర్‌ప్రైజ్ ఇస్తారా? అని వెయిటింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ నెల 20న జూనియర్ బర్త్ డే సందర్భంగా డ్రాగన్ ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. ఇంకా కేవలం 7 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని చిత్ర బృందం ట్వీట్ చేసింది. దీంతో యంగ్ టైగర్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా.. ఈ చిత్రాన్ని నందమూరి కళ్యాణ్‌రామ్, నవీన్ యేర్నేని, వై. రవిశంకర్, కొసరాజు హరికృష్ణ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది థియేటర్లలో సందడి చేయనుంది.



## సమంత 'మా ఇంటి బంగారం' కొత్త రిలీజ్ డేట్.. యాంగ్రీ లుక్‌తో అదిరిపోయిన పోస్టర్!

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మా ఇంటి బంగారం'పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ ఆసక్తి నెలకొంది. ఫీమేల్ సెంట్రిక్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ప్రముఖ దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తుండటంతో సినీ అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. మొదట ఈ సినిమాను మే 15న విడుదల చేయాలని మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ మూవీ రిలీజ్ వాయిదా పడింది. దీంతో అభిమానులు కొత్త రిలీజ్ డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. తాజాగా చిత్రబృందం అధికారిక ప్రకటనతో క్లారిటీ ఇచ్చింది. 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సంప్రదాయ పట్టుచీరలో కనిపిస్తున్న సమంత చేతిలో తుపాకీ పట్టుకుని సీరియస్, యాంగ్రీ లుక్‌లో కనిపించడం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. పోస్టర్‌ను చూస్తుంటే సినిమాలో ఆమె పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతుందనే అభిప్రాయం అభిమానుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఈ సినిమాపై మంచి బజ్ ఏర్పడగా.. తాజా పోస్టర్ ఆ హైప్‌ను మరింత పెంచింది. ముఖ్యంగా సమంత గత కొంతకాలంగా విభిన్న కథలను ఎంచుకుంటూ నటిగా కొత్త కోణాలను చూపిస్తోంది. ఈ క్రమంలో 'మా ఇంటి బంగారం' కూడా ఆమె కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ చిత్రాన్ని ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడు సంతోష్ నారాయణ్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండటం మరో ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు సినిమాకు అదనపు బలంగా నిలుస్తాయని అభిమానులు ఆశిస్తున్నారు. ఇక సమంతకు గత కొంతకాలంగా సోలో హిట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో 'మా ఇంటి బంగారం' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.



## ఉదయ్ కిరణ్ హీరోయిన్ మూవీ.. రిలీజ్ ఎప్పుడంటే?

నాజర్, అంజలి ప్రధాన పాత్రల్లో వస్తోన్న ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్ ముసలోడికి దసరా పండుగ. ఈ సినిమాకు మనోహర్ దర్శకత్వం వహించారు. రమణా ఫిలిమ్స్ బ్యానర్‌పై నిర్మాత రమణ వాళ్లె నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా మే 15న థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సందర్భంగా నిర్మాత రమణ మాట్లాడుతూ.. "ప్రేక్షకులు థియేటర్‌కు వస్తే రెండు గంటల పాటు కష్టాలన్నీ మర్చిపోయి హాయిగా నవ్వుకునేలా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దాం. సినిమా అవుట్‌పుట్ పట్ల మేము చాలా ఆత్మవిశ్వాసంతో ఉన్నాం. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమా ప్రతి ఒక్కరికి నచ్చుతుందని నమ్మకముంది. ఈ సినిమాను మా పితృ సమానులు దివంగత దర్శకుడు ఈవీవీ సత్యనారాయణకు అంకితమిస్తున్నాం" అని తెలిపారు. ఈ సినిమాలో అనిత (నువ్వు నేను ఫేం), కోవై సరళ, శరణ్య, సత్య కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీకి డి. ఇమాన్ సంగీతమందించారు.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri - 515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,Anantapur District,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com